


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 117 | కర్నూలు | గురువారం 22 మే 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# విశాఖలో యోగా ఇంటర్నేషనల్ డే




## యోగా మన వారసత్వ ప్రక్రియ
## అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన ఘనత మోడీదే
## సిఎం చంద్రబాబు వెల్లడి

అమరావతి,మే21 : యోగా ఇంటర్నేషనల్ డేను ఆంధ్రప్రదేశ్‌లో ఘనంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖ కేంద్రంగా జూన్ 21న నిర్వహించే కార్యక్రమంలో ప్రధాని మోడీ హాజరవుతారని అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. నాగరికతకు భారతదేశం పెట్టింది పేరన్నారు. యోగా మన వారసత్వమని.. యోగా ఇంటర్నేషనల్ డేగా గుర్తింపు రావడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కారణమన్నారు. యోగా మెరుగైన జీవనానికి దోహద పడుతుందని తెలిపారు. నేడు ప్రపంచంలో అన్ని దేశాల్లో జరుపుకునే కార్యక్రమం యోగా అని చెప్పుకొచ్చారు. యోగా అనేది కొద్దిమందికో లేక.. కొన్ని ప్రాంతాలకో సంబంధించింది కాదన్నారు. అందరి జీవితాల్లో యోగా అనేది ఒక భాగం కావాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం యోగా అని చెప్పుకొచ్చారు. ఫొటోలు, ఈవెంట్ కోసం ఒక రోజు చేసే కార్యక్రమం కాదన్నారు. ప్రతి ఒక్కరిలో ప్రగాఢమైన మార్పు తీసుకొచ్చే కార్యక్రమం యోగా అని తెలిపారు. యోగా దినోత్సవాన్ని ప్రధాని మోదీ ఒక దీక్ష , పట్టుదలతో చేస్తున్నారన్నారు. నేటి (బుధవారం) నుంచి నెల రోజుల పాటు యోగాంధ్ర -2025పేరుతో ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది పాల్గొనేలా కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. 5 లక్షల మందితో వచ్చే నెల 21 తేదీన యోగా డే నిర్వహిస్తామని.. ఉదయం 7 నుంచి 8 గంటల వరకూ విశాఖపట్నం రామకృష్ణ బీచ్‌లో యోగ డే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 10 లక్షల మందికి యోగా సర్టిఫికెట్ ఇస్తామన్నారు. యోగా వల్ల తనకు మానసిక ప్రశాంత ఏర్పడిందని ముఖ్యమంత్రి అన్నారు. అనేక స్వచ్ఛంద సంస్థలు యోగాను ప్రమోట్ చేస్తున్నాయని తెలిపారు. 27 జిల్లాలో నెల రోజులపాటు యోగాంధ్ర పేరుతో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మీడియా సైతం యోగాను ప్రమోట్ చేసేందుకు కృషి చేయాలని కోరారు. 2,500 మందిని మాస్టర్ ట్రైనర్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.కాగా.. విజయవాడ హరిత బెరంపార్కులో యోగాంధ్ర జనజాగృతి కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. మే 21 నుంచి జూన్ 21 వరకు నెల రోజులపాటు యోగాంధ్ర ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మంది యోగాలో ప్రవేశించేలా అవగాహన, శిక్షణ ఇవ్వనున్నారు. నిపుణులు రూపొందించిన యోగా కామన్ ప్రోటోకాల్ ప్రకారం శిక్షణ, అభ్యాసం చేస్తారు. యోగాలో శిక్షణ పొందిన కనీసం 20 లక్షల మందికి సర్టిఫికెట్ల జారీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జూన్ 21న విశాఖ ఆర్కే బీచ్‌లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో, వార్డు స్థాయిలో ప్రజలకు యోగా ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తామని.. ప్రతిఒక్కరూ తమ జీవన మార్గంలో యోగా అభ్యసనాన్ని భాగం చేసుకోవాలని ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు తెలిపారు. యోగాంధ్ర మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, యోగా ఔత్సాహికులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# మావోయిస్టు చీఫ్ ఎన్‌కౌంటర్

బీజాపూర్,మే21( ): ఛత్తీస్‌గఢ్ మరోసారి తుపాకీ మోతతో దద్దరిల్లింది. మావోయిస్తులకు భారీ దెబ్బ పడింది. ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత సహా మొత్తం 27మంది హతమయ్యారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ. 1.5కోట్లు రివార్డు ఉందని తెలిపారు. 'నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం అంటూ అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయి స్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శి స్థాయి కలిగిన నేత మృతి చెందడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో భద్రతా దళాలకు అభినందనలు తెలిపారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది' అని అమిత్ షా ఎక్స్‌లో పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల కేశవరావును బసవరాజు, క్రిష్ణ, వినయ్, గంగన్న, బసవర రాజు, ప్రకాష్, బీఆర్, ఉమేష్, రాజు, విజయ్, కేశవ్, దారపు నరసింహారెడ్డి, నరసిం హ అని మారు పేర్లతో కూడా పిలిచే వారు. 2018 నవంబర్‌లో ముప్పా ల లక్ష్మణరావు అలియాస్ గణపతి రాజీనామా తర్వాత అతను పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామంలో 1955లో కేశవరావు జన్మించారు. తండ్రి వాసుదేవరావు ఉపాధ్యా యుడు. కేశవరావుకుసోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు.కేశవరావు ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే సాగింది. తాతగారి ఊరు అయిన టెక్కలి మండలం తలగాంలో హైస్కూల్ విద్య, టెక్కలి జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన ఆయన.. డిగ్రీ రెండో సంవత్సరం చదువుతుండగా వరంగల్‌లో బీటెక్ అక్కడికి వెళ్లి జాయిన్ అయ్యారు. వరంగల్‌లోని రీజినల్ ఇంజినీరింగ్ కళాశాల (ఆర్ఈసీ) బీటెక్ చదువుతుండగానే రాడికల్ విద్యార్థి సంఘం వైపు అడుగులు వేశారు.



# సిఐ పై దాడి 2 కేసులో ఏడుగురికి జైలు, జరిమాన



# తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు..

## ఈదురు గాలులతో కూడా వానలు పడే ఛాన్స్
## అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన వాతావరణశాఖ

విశాఖపట్టణం/హైదరాబాద్,మే21( తెలుగు రాష్టాల్లో్ర పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. రానున్న ఐదు రోజుల పాటు కూడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. కోస్తా పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న ద్రోణి మరో 12 గంటల్లో అల్పపీడనంగా మారే అవకాశం ఉందని, 36 గంటల్లో అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అంటున్నారు. రెండ్రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, మరో ఐదు రోజుల పాటు కూడా ఈదురుగాలులతో కూడా వర్షాలు పడనున్నాయని అధికారులు తెలిపారు. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో పలు జిల్లాలో వర్షం పడే అవకాశం ఉందంటున్నారు. పశ్చిమ, తూర్పు జిలాలకు భారీ వర్షాలు పడతాయని తెలిపారు. అటు తెలంగాణలోనూ పలు రాష్టాల్లో్ర కుండపోత వర్షాలు పడనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. 15 జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని అధికారులు వెల్లడించారు. హైదరాబాద్, నిజామాబాదు, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ, గద్వాల్, నగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌బాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారీ వర్షాలు కురవనున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ద్రోణి ప్రభావంతో తెలంగాణ రాగల ఐదురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉత్తర కర్నాటక-గోవా తీరాల వెంబడి తూర్పు మధ్య అరేబియా సముద్రంపైనున్న ఉపరితల ఆవర్తం నుంచి కోస్తాంధ్ర వరకు ద్రోణి సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉందని.. ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంతాలు, పరిసరాలను ఆనుకొని ఉన్న దక్షిణ తెలంగాణపై ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల విస్తరించి ఉందని వాతావరణశాఖ పేర్కొంది.

# ఎపికి ఆరు కుంకీ ఏనుగుల అప్పగింత

## డిప్యూటీ సిఎం పవన్ సమక్షంలో అప్పగింత కార్యక్రమం
## పంటపొలాలను,,రైతులను కాపాడడమే లక్ష్యమన్న పవన్







బెంగళూరు,మే21( కర్నాటక నుంచి కుంకీ ఏనుగులు వచ్చాయి. ఏపీకి ఆరు కుంకీ ఏనుగులను కర్ణాటక ప్రభుత్వం అప్పగించింది. బెంగళూరులోని విధానసౌధలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. కుంకీ ఏనుగుల అప్పగింత, వాటి సంరక్షణకు సంబంధించిన డాక్యుమెంట్లను పవన్‌కు సిద్ధరామయ్య అందజేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ కుంకీ ఏనుగులు ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి, సీఎం సిద్ధరామయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి సాయం అడిగినా కర్ణాటక ప్రభుత్వం ముందుకొస్తోందన్నారు. ఏపీ, కర్ణాటక మధ్య సహకారం ఇలాగే కొనసాగాలని పవన్ ఆకాంక్షించారు. కుంకీ ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. ఏపీ, కర్ణాటక మధ్య 9 ఒప్పందాలు కుదుర్చుకున్నామన్నారు. పంటపొలాల్ని నాశనం చేస్తున్న అడవి ఏనుగులను నియంత్రించేందుకు కుంకీ ఏనుగులను రంగంలోకి దించుతారు. కుంకీలు పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన ఏనుగులు. ఎక్కడైనా ఏనుగుల గుంపు దాడికి దిగినప్పుడు కుంకీలను రంగంలోకి దింపుతారు. ఏనుగులను తరిమికొట్టడంలో ఇవి కీలక భూమిక పోషిస్తాయి. కొన్నిసార్లు గాయపడిన లేదా చిక్కుకున్న అడవి ఏనుగును రక్షించడానికీ వీటిని ఉపయోగిస్తారు. సాధారణంగా కుంకీ ఏనుగులుగా మగవాటినే ఎంపిక చేసుకుంటారు. ఎందుకంటే ఇవి మాత్రమే ఒంటరిగా సంచరిస్తుంటాయి. వీటిని బంధించి కొన్ని నెలల పాటు శిక్షణ ఇస్తారు. తర్వాత ఆపరేషన్ల కోసం వాడుతుంటారు. ఏనుగుల గుంపును అడవిలోకి తిరిగి పంపించేంత వరకు ఇవి విశ్రమించవు. కొన్నిసార్లు పంట పొలాలపైకి వచ్చిన ఏనుగులతో ఇవి తలపడాల్సి ఉ ంటుంది కూడా. అందుకే పోరాడడంలోనూ వీటికి ప్రత్యేక శిక్షణ ఇస్తారు.ఏజెన్సీ ఏరియాల్లో ఏనుగుల వల్ల పలు సమస్యలు ఉ త్పన్నమవుతున్నాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. చిత్తూరు జిల్లాలోని పలు ప్రాంతాలతోపాటు శ్రీకాకుళం, సాలూరు ప్రాంతాల్లో ఈ సమస్య అధికంగా ఉందన్నారు. అటవీ భూమిని ఆక్రమించడం వల్ల ఏనుగులే జనవాసాల్లోకి వస్తున్నాయో లేక ఏం జరుగుతుందో తెలియడం లేదన్నారు. కానీ ఈ తరహా సమస్యను కర్ణాటక ప్రభుత్వం చాలా పకడ్బందీ ప్రణాళికతో నిరోధిస్తుందని తెలిపారు. అందులో భాగంగా ఈ ప్రభుత్వం చాలా ఏనుగులకు శిక్షణ ఇచ్చిందన్నారు.

# సంపాదకీయం

## బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్

భారత ఆర్థిక వ్యవస్థ ఓరేంజ్‌లో దూసుకుపోతోంది అనేక రంగాలపై ఏకకాలంలో పనిచేస్తోంది. దేశ ఆర్థిక వ్యవస్థను పెంచడానికి తయారీ రంగానికి ప్రాధాన్యత ఉన్న చోట ప్రోత్సహిస్తోంది. మరోవైపు, ఎగుమతులను పెంచడంపై ప్రభుత్వం వేగంగా కృషి చేస్తోంది. అటువంటి పరిస్థితిలో, ప్రభుత్వం పడిన కష్టానికి ఇప్పుడు ఫలితం దక్కుతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పుడు, ఎగుమతులకు సంబంధించి భారతదేశానికి వచ్చిన వార్తలను బట్టి, ప్రపంచ స్థాయిలో భారతదేశం తన బలాన్ని అమాంతం పెంచుకుంటోంది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, భారతదేశం ఇప్పుడు సముద్ర ఉత్పత్తుల ఎగుమతి పరంగా ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద దేశంగా అవతరించింది.భారతదేశం ఇప్పుడు సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులలో నాల్గవ అతిపెద్దదిగా అవతరించింది. 2014-15లో 105 దేశాలు భారతీయ సముద్ర ఉత్పత్తులను దిగుమతి చేసుకోగా, 2025 ఆర్థిక సంవత్సరంలో 130 దేశాలు పెరిగాయని వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది. 2024-25లో, భారతదేశం 16.85 లక్షల మెట్రిక్ టన్నుల సముద్ర ఉత్పత్తులను ఎగుమతి చేయగా, 2014-15లో ఇది 10.51 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంది. ఆక్వాకల్చర్ పద్ధతుల్లో పురోగతి, మెరుగైన కోల్డ్ చైన్ మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ నాణ్యత నిబంధనలకు కట్టుబడి ఉంది. దీంతో దేశ సముద్ర ఎగుమతులు 2015 ఆర్థిక సంవత్సరంలో ౩5.4 బిలియన్ల నుండి 2024-25 నాటికి ౩7.2 బిలియన్లకు పెరుగుతాయని భావిస్తున్నారు. ఈ విస్తరణ భారతీయ సముద్ర ఉత్పత్తులకు పెరుగుతున్న ప్రపంచవ్యాప్తంగా డిమాండ్‌ను, అధిక విలువ కలిగిన మార్కెట్లలోకి ప్రవేశించడానికి ఎగుమతిదారులు చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని ఒక అధికారి తెలిపారు. ఎగుమతి గమ్యస్థానాలు ఈ వైవిధ్యీకరణ మార్కెట్ నష్టాలను తగ్గిస్తుంది. దీర్ఘకాలిక వృద్ధికి అవకాశాలను తెరుస్తుందని ఆయన అన్నారు.సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో భారతదేశం ర్యాంకింగ్ 2014-15లో ఎనిమిదవ స్థానం నుండి నాలుగు స్థానాలు మెరుగుపడింది. ఇది ప్రపంచ మార్కెట్‌లో దాని పెరుగుతున్న పోటీతత్వాన్ని, విశ్వసనీయతను సూచిస్తుంది. గత దశాబ్దంలో భారతదేశ సముద్ర ఎగుమతులు పరిమాణం, విలువ పరంగా బలమైన వృద్ధిని కనబరిచాయని, ప్రపంచ సముద్ర ఆహార వాణిజ్యంలో దేశాన్ని ప్రధాన పాత్రధారిగా నిలబెట్టాయని అధికారి తెలిపారు. ఈ కాలంలో 3.15 శాతం సమ్మేళన వార్షిక వృద్ధి రేటుతో, భారతదేశం ప్రపంచ సగటు వృద్ధి రేటు 2.7 శాతం కంటే ముందుంది, అంతర్జాతీయ మత్స్య రంగంలో దాని వృద్ధి స్థానాన్ని మరింత బలోపేతం చేసింది. జీడీపీ విషయంలో ప్రపంచ అగ్ర దేశాలను వెనక్కినెడుతోంది. భారత్‌లోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెరుగుతుండడం, యువ జనాభా, పట్టణ ఆదాయాలు పెరగడంతో భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా వృద్ధి చెందుతోంది. ఇప్పటికే భారతదేశం ప్రపంచంలోని 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిన విషయం తెలిసిందే.అయితే 2030 నాటికి భారత్ మరింత బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదగనుంది. ఎస్ అండ్ పీ గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ ఈ విషయాన్ని తెలిపింది. 2030 నాటికి 7.3 లక్షల కోట్ల డాలర్ల జీడీపీతో ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదగనుందని తెలిపింది. జపాన్‌ను వెనక్కి నెట్టడం ద్వారా ఆసియాలో అదిపెద్ద రెండో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుందని ాడఖ గ్లోబల్ ఇండియా మ్యానుఫ్యాక్చరింగ్ తన తాజా పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ తన నివేదికలో తెలిపింది. ఇదిలా ఉంటే 2021, 2022లో వేగవంతమైన ఆర్థిక వృద్ధి తర్వాత, భారత ఆర్థిక వ్యవస్థ 2023 ఆర్థిక సంవత్సరంలో బలమైన వృద్ధిని చూపుతూనే ఉంది.ాడఖ గ్లోబల్ ఇండియా మ్యానుఫ్యాక్చరింగ్ అంచనా ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ 6.2 నుంచి 6,3 శాతం పెరగనుందని చెబుతోంది. దీంతో భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా అవతరించనుంది. ఆసియాలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 7.8 శాతంగా ఉంది. ఈ లెక్కన ఆర్థిక వ్యవస్థ ఇలాగే వృద్ధిలో కొనసాగితే.. భారత్ రెండో స్థానంలోకి రావడం ఖాయంగా తెలుస్తోంది. దేశీయంగా డిమాండ్‌లో బలమైన వృద్ధి కనిపిస్తుండడం సానుకూల అంశమని ఎస్ అండ్ పీ చెబుతోంది.ఇదిలా ఉంటే ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగల దేశంగా అమెరికా అగ్ర స్థానంలో ఉన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత చైనా రెండో స్థానంలో ఉండగా, మూడో స్థానంలో జపాన్ ఉంది. అయితే ప్రస్తుతం భారత్‌లో కనిపిస్తున్న వృద్ధి ఇలాగే కొనసాగితే 2030 నాటికి భారతదేశ జీడీపీ జర్మనీని అధిగమిస్తుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక 2039 నాటికి భారత్‌లో 110 కోట్ల మంది భారతీయులకు ఇంటర్‌నెట్ లభించనుందని, 5జీ నెట్‌వర్క్ అందుబాటులోకి రాకవడంతో దేశంలో ఇ-కామర్స్ గణనీయంగా 4జీ నుంచి 5జీ సాంకేతికతకు మారడంతో ఇ-కామర్స్ గణనీయంగా వృద్ధి చెందనుంది.

# యోగాంధ్రలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయండి

**సచివాలయ సిబ్బందితో కమిషనర్ యస్.రవీంద్ర బాబు**
**జూన్ 21వ వరకు ప్రచార కార్యక్రమాలు**
**ఆస్తి పన్ను మదింపు పక్కాగా చేపట్టండి**






కర్నూలు, మే 11(శ్రీచక్ర): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన మోగాంధ్ర కార్యక్రమంపై ప్రజల్లో చైతన్యం కలిగించి మాసోత్సవ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యేలా చూడాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. బుధవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ మందిరంలో అడ్మిన్, అమినిటీస్, ప్లానింగ్, శానిటేషన్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు యోగా ప్రాముఖ్యతను విస్తృత ప్రచారం ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించాలని, 40% మంది ప్రజలు యోగాంధ్రలో భాగస్వామ్యం అయ్యేలా చూడాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన యోగాంధ్ర యాప్‌లో సుముఖంగా ఉన్న వారి వివరాలను నమోదు చేయాలని, వచ్చే నెల 21న కర్నూలులో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి పెద్దసంఖ్యలో ప్రజలు తరలి వచ్చేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం మాసోత్సవ కార్యాచరణను వివరించారు.×ఆస్తి పన్ను మదింపు పక్కాగా చేపట్టండిరాష్ట్ర వ్యాప్తంగా నగర/పట్టణాల్లో కొంతమంది యజమానులు అధునాతన భవనాలు కట్టినా పాత ఇంటి బిల్లులు ఇంకా జనరేట్ అవుతునందున, వాటిని పునః పరిశీలన ద్వారా సరి చేయాలని కమిషనర్ సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. ఇంటింటి సర్వే పక్కాగా చేపట్టి, కొలతలకు విరుద్ధంగా పన్ను ఉండటం, కొత్తగా భవనాలు నిర్మించినా, మొదటి అంతస్తు వరకు పన్ను వేసి రెండు, మూడు అంతస్తులకు పన్నులు లేకపోవడం, కాలనీలకు పన్నులు వేయకపోవడం, డాక్యుమెంట్లు సరిగ్గా లేవని పన్నులు వేయకపోవడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని క్షుణ్ణంగా పునః పరిశీలించాలని సూచించారు. ఏమాత్రం తగ్గినట్లు అనుమానం ఉన్నా తక్షణమే వాటికి పన్నులు విధించాలని ఆదేశించారు. నగరంలో పునః పరిశీలన ద్వారా రూ.15.54 కోట్ల అదనపు పన్ను ఆదాయం రావాల్సి ఉందన్నారు. అలాగే ట్యాబ్ కనెక్షన్‌లను సైతం పరిశీలించాలని, ఏవైనా కారణాలతో కొళాయి చార్జీలు విధించకపోయి ఉంటే తక్షణమే చార్జీలు వేయాలని పేర్కొన్నారు. వచ్చే నెల 15 వరకు ఈ సర్వే పూర్తి చేయాలని, ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించిన కఠిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, ఆర్ఓ జునైద్, సూపరింటెండెంట్ వాజిద్, ఆర్ఐలు, తదితరులు పాల్గొన్నారు

# కర్మాగారాల్లో భద్రత తప్పనిసరి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




కర్నూలు, మే 21 (శ్రీచక్ర): జిల్లాలో కర్మాగారాల్లో భద్రతకు అవసరమైన చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో కర్మాగారాల్లో చేపట్టాల్సిన భద్రత చర్యలపై సమీక్షించేందుకు ఫ్యాక్టరీస్ శాఖ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న కర్మాగారాల్లో ప్రమాదాలు జరగకుండా నిర్దేశిత ప్రమాణాల మేరకు కచ్చితంగా భద్రతా చర్యలు తీసుకోవాలని కర్మాగారాల యాజమాన్యాల ప్రతినిధులను ఆదేశించారు. ఊఖఅఒ పైప్ లైన్ ను డ్రోన్ లతో పర్యవేక్షించే అంశంపై పరిశీలించాలని ఫ్యాక్టరీల విభాగం డిప్యూటీ చీఫ్ ఇన్ స్పెక్టర్ కు సూచించారు..కర్మాగారాల్లో మాక్ డ్రిల్ లు తరచుగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.. ఫైర్,పోలీస్, రెవెన్యూ, వైద్య తదితర అత్యవసర విభాగాలు కూడా ఈ మాక్ డ్రిల్ లో పాల్గొనాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ప్రమాదకరమైన కర్మాగారాల్లో సబ్ కమిటీ లు ఇచ్చిన నివేదికల మేరకు భద్రతా చర్యలను మరోసారి చెక్ చేయాలని కలెక్టర్ డిప్యూటీ చీఫ్ ఇన్ స్పెక్టర్ ను ఆదేశించారు. డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ సభ్యులు కూడా టీమ్ గా వెళ్ళి కర్మాగారాల్లో భద్రతా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.అలాగే కర్మాగారాల్లో భద్రతా చర్యలను థర్డ్ పార్టీ సేఫ్టీ ఆడిట్ చేయించాలన్నారు..కర్మాగారాల్లో ప్రమాదాలు జరగకుండా ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు, ప్రమాదాలు జరిగినపుడు ఎలా స్పందించాలి , టోల్ ఫ్రీ నంబర్ తదితర వివరాలను ప్రజలకు తెలిసేలా సమాచారాన్ని సంబంధిత వెబ్ సైట్స్ లో ఉంచాలని, అలాగే వార్తాపత్రిక ల్లో ప్రచురించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డిప్యూటీ చీఫ్ ఇన్ స్పెక్టర్ ను ఆదేశించారు. ఫ్యాక్టరీల విభాగం డిప్యూటీ చీఫ్ ఇన్ స్పెక్టర్ నారాయణ రెడ్డి జిల్లాలో ఉన్న కర్మాగారాల పరిస్థితి గురించి వివరించారు. టిజివి ాఖీంంఅ లిమిటెడ్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, ఊఖఅఒ సంస్థల ప్రతినిధులు కర్మాగారాల్లో చేపట్టిన భద్రత చర్యల గురించి వివరించారు. సమావేశంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి అవినాష్ జయసింహ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఇతర సభ్యులు, వివిధ పారిశ్రామిక సంస్థల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# కోడెల శివరామ్ ఫ్యూచర్...?



గుంటూరు, మే 21, దివంగత మాజీ మంత్రి... నవ్యాంధ్రప్రదేశ్ తొలిస్పీకర్ కోడెల శివప్రసాద్ మరణించినా రాజకీయంగా ఆయన సమైక్యాంధ్రప్రదేశ్‌లోనే తనదైన ముద్ర వేసుకున్నారు. ఆయన కుటుంబ రాజకీయ ప్రస్థానంతో ఆయనతోనే దాదాపు ముగిసిపోయినట్టుగానే కనిపిస్తోంది. 2019 ఎన్నికల్లో సత్తెనపల్లి నుంచి కోడెల శివప్రసాద్ ఓడిపోయారు. ఆయన మరణాంతరం ఆయన వారసుడు శివరాం సత్తెనపల్లి ఇన్‌చార్జ్ పగ్గాల కోసం చేయని ప్రయ్నతం అంటూ లేదు. శివరాం ఎన్ని ప్రయత్నాలు చేసినా చంద్రబాబు సత్తెనపల్లి ఇన్‌చార్జ్ పగ్గాలు నాన్చుతూ వచ్చి ఎన్నికల గత ఏడాది బీజేపీ నుంచి పసుపు కుండువా కప్పుకున్న మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణకు ఇచ్చారు. శివరాం గగ్గోలు పెట్టినా చంద్రబాబు, చినబాబు లోకేష్ ఇద్దరూ లైట్ తీసే?కున్నారు. అటు నరసారావుపేట వైపు కన్నేద్దామనుకుంటే అక్కడ బీసీ కోటాలో అరవిందబాబు కాచుకుని ఉన్నారు. అప్పటికే ఉమ్మడి గుంటూరు జిల్లాలో కమ్మ కోటాలో నేతలు లెక్కకు మిక్కిలిగా నియోజకవర్గాలు ఆక్రమించేసుకుని ఉన్నారు. వీరి మధ్యలో కోడెల శివరాం గోడు పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఆలపాటి రాజా లాంటి నేతకే సీటు లేదు. అటు కొమ్మలపాటి కూడా సీటు త్యాగం చేశారు. అయితే వీరికి ఏదోలా న్యాయం జరిగినట్టే. ఆలపాటిని ఎమ్మెల్సీని చేసేశారు. కొమ్మలపాటి పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్నారు. రేపోమాపో చంద్రబాబు బహిరంగ హామీ మేరకు ఆయన కూడా ఎమ్మెల్సీ అవుతారు. ఇప్పటికే ఉన్న ఇద్దరు ఎంపీలు, పలువురు ఎమ్మెల్యేలు.. కమ్మ ఎమ్మెల్సీలకు తోడు కొత్తగా నామినేటెడ్ పదవులు వచ్చిన రాయపాటి శైలజ అటు ఒక కేంద్ర మంత్రిగా పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రిగా జిల్లాలో కోటాలో నారా లోకేష్ ఉండగా.. ఎంత కోడెల కొడుకు అయినా... కమ్మ అయినా శివరాంను ఎవరు ? పట్టించుకుంట?రు ? ఎందుకు దగ్గరకు తీసుకుంటారు ? శివరాం వల్ల పార్టీకి ఎంత మైలేజ్ అన్న లెక్కలేసుకోకుండా చంద్రబాబు, లోకేష్ ఉంటారా ? ఖచ్చితంగా ఆ లెక్క తీస్తే ఆన్సర్ ఏంటో ఆ తండ్రి కొడుకులకే బాగా తెలుసు. కోడెల వారసుడు అయినా ఇప్పుడున్న పరిస్థితుల్లో పొలిటికల్ గా ఆడడానికి శివరాంకు గ్రౌండ్ అంటూ లేదు. సత్తెనపల్లిలో కన్నా కాచుకుని ఉన్నారు. ఆయన తర్వాత ఆయన వారసులు అక్కడ బలంగా పాతుకుపోవడానికి సిద్ధంగా ఉన్నారు. కన్నాను కాదనుకున్నా చాలా మంది టీడీపీ కీలక నేతల కన్ను సత్తెనపల్లిమీదే ఉంది. నరసారావుపేట జనాలు కోడెల ఫ్యామిలీని ఎప్పుడో 2004 ఎన్నికల్లోనూ కాదనుకున్నారు. పైగా మొన్న కూటమి వేవ్‌లో బీసీ కోటాలో అరవింద బాబు నెగ్గారే తప్పా.. అక్కడ టీడీపీ పట్టుకోసమే ఆపసోపాలు పడుతోంది. మొన్న వచ్చిన గెలుపుకూడా ఇరవై ఏళ్ల తర్వాత వచ్చింది. కూటమి ప్రభుత్వం వచ్చి ఇప్పటికే ఏడాది అవుతోంది. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో మహామహులైన వారికి చంద్రబాబు హామీలు ఇచ్చిన వారికి పదవులు వస్తాయా ? రావా ? అన్న సస్పెన్స్ ఉంది. శివరాం నిన్నమొన్నటి వరకు అధిష్టానాన్ని కలవడానికే ఇబ్బందులు పడ్డారు. మరి ఇప్పుడున్న పరిస్థితుల్లో శివరాంకు ప్రభుత్వ పరంగా ఏ నామినేటెడ్ పదవి అయినా వస్తుందా ? అంటే ఆన్సర్ కష్టమే అని చెప్పాలి. ఏదేమైనా శివరాం 2029 పొలిటికల్ ఆశలు కూడా కనుచూపుమేరలో కనపడడం లేదు.

# ఎన్టీఆర్ వైద్య సేవలపై సూపర్డెంట్ సమీక్ష

రామచంద్రాపురం, మే 21 (శ్రీచక్ర)రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి నందు ఏరియా ఆసుపత్రి సూపరిండెట్ ప్రవీణా ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వైద్యి సేవలు ,వైద్య సేవలు పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.సమీక్షలో వైఖ్యలు, స్టాఫ్ నర్సులు, ఆరోగ్యశ్రీలో కేటా ఎంట్రీ ఆపరేటర్లు, వైద్యమిత్రలు ,ఓపి, ఐపి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా పేషంట్ల ఏరియ ఆసుపత్రి కి వచ్చేటప్పుడు ఆధార్కార్డు, సెల్ ఫోన్ నెంబరు, ఆరోగ్యశ్రీ కార్డు విధిగా తెచ్చుకొని నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు .

# శ్రీరామదూతం శిరసా నమామి

**గురువారం హనుమత్ జయంతి**



శ్రీరాముడి దాసుడు హనుమంతుడు. 'ఓ రామదూతా! నీకు నమస్సులు' అనే భావోద్వేగంతో ఎంతోమంది భక్తులు హనుమంతుడిని సేవిస్తుంటారు. భగవత్ సేవకు కావాల్సిన అహేతుకమైన నిబద్ధత, అపారమైన శక్తి, అమితమైన భక్తి, అచంచలమైన దాస్యభావం ఆంజనేయుడి సొంతం. రామనామాన్ని స్మరించడం వల్లే ఆయన చిరంజీవిగా నిలిచాడు.హనుమంతుడు ఎంతో శక్తిమంతుడే కాదు, భక్తిపరంగా అత్యుత్తముడు. భగవంతుడి దాసునిగా జీవించడం వల్లే ఆయన మహోన్నతిని సాధించాడు. నవవిధ భక్తి మార్గాల్లో 'దాస్యం' అనే అంగానికి ప్రతీకగా భాగవతంలో హనుమంతుడిని ప్రస్తావిస్తారు. 'హనుమంతుడు చేసింది ఒక్కటే.. శ్రీరాముడు చెప్పిన విధంగా సేవచేయడం. ప్రశ్నించలేదు, ఆలస్యం చేయలేదు. రాముడు చెప్పిన పనిని శిరసావహించి చేశాడు. లక్ష్మణుడికి ఔషధం తెచ్చే పని అప్పగించగానే.. పర్వతాన్ని ఆసాంతం తీసుకురావడం, రావణుడి నగరాన్ని ధ్వంసం చేయడం ఇలా ఎన్నో దృష్టాంతాలు కనిపిస్తాయి. సర్వదా రామదాసుడిగా ఉండాలనే కోరుకున్నాడు హనుమ. ఆయన మోక్షం కోరుకున్నవాడు కాదు. సర్వలోకాధికారాన్ని ఆశించలేదు. ఆయన కోరుకున్నది ఒక్కటే.. శ్రీరాముడి సేవ చేసే అవకాశమే తరతరాలకు దక్కాలి' అని శ్రీల ప్రభుపాదుల వారు ఆంజనేయుడి రామభక్తిని చాటారు.

# ఘనంగా యోగాంధ్ర జనజాగృతి కార్యక్రమం ప్రారంభం

విజయవాడ,విజయవాడ హరిత బెరంపార్కులో యోగాంధ్ర జనజాగృతి కార్యక్రమం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. మే 21 నుంచి జూన్ 21 వరకు నెల రోజుల పాటు యోగాంధ్ర ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు జరగనున్నాయి. రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మంది యోగాలో ప్రవేశించేలా అవగాహన, శిక్షణ ఇస్తున్నారు. నిపుణులు రూపొందించిన యోగా కామన్ ప్రోటోకాల్ ప్రకారం శిక్షణ, అభ్యాసం చేయనున్నారు. యోగాలో శిక్షణ పొందిన కనీసం 20 లక్షల మందికి సర్టిఫికెట్ల జారీకి ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు జరుగుతాయి. జూన్ 21న విశాఖ ఆర్కే బీచ్లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్ఓ ప్రధాని, ముఖ్యమంత్రి పాల్గొంటారు.ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమం) ఎంటీ కృష్ణబాబు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో, వార్డు స్థాయిలో ప్రజలకు యోగా ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తాం. ప్రతిఒక్కరూ తమ జీవన మార్గంలో యోగా అభ్యసనాన్ని భాగం చేసుకోవాలని అన్నారు. యోగాంధ్ర మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం యోగా ఔత్సాహికులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.జ

# తప్పు... తప్పే.... ఎవరు చేసినా.

**బిజెపి నేత బి పి ప్రతాప్ రెడ్డి**

మైదుకూరుతప్పు..తప్పేనని ...అది ఎవరు చేసినా తప్పు కిందికే వస్తుందని అందుకు నిదర్శనమే పైన కనపడుతున్న ( బోర్డు)నామ పలకం నిదర్శనమని మైదుకూరు బిజెపి నేత బిపి ప్రతాప్ రెడ్డి బుధవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు.వైసిపి ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసిన బోర్డు లో ఉన్న బొక్కాయిపల్లి అనే నామ పలకం ఏర్పాటు చేశారు అయితే ఆ ఊరి అసలు పేరు బక్కాయ పల్లి పేరులో దొర్లిన అక్షర దోషం వల్ల తప్పుడు అర్థాలు వచ్చే ఉద్దేశం ఉంది కానీ అధికారులను కానీ ఎందుకు శిక్షించకూడదని పేర్కొన్నారు వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆ గ్రామమంతా తమ పార్టీకి మద్దతుదారులుగా ఉన్నారని అయితే ఇలా తప్పుడు నామఫలకం ఏర్పాటు చేయడం వల్ల వైసీపీ ప్రభుత్వం తమ మద్దతుదారులకు కానుకగా ఇచ్చారా లేక మరొకటిగా చెప్పాలా అని ఆయన వైసీపీ నాయకులను సూటిగా ప్రశ్నించారు ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు గుర్తించి ఆ నామ పలకాన్ని తొలగించి అదే ప్లేస్ లో అక్షర దోషం లేకుండా ఆ గ్రామం పేరు రాసి ఆ నామ పలకం ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు

## సిఐ పై దాడి కేసులో ఏడుగురికి జైలు, జరిమాన



కర్నూల్ లీగల్, మే 21(శ్రీ చక్ర ): కర్నూలు నగరంలోని బంగారు పేటలో కబ్జాకు గురైన ప్రభుత్వభూమినిలోని ఆక్రమణలు తొలగింపు సమయంలో పోలీసు బందోబస్తు నిర్విహిస్తున్న సిఐ పార్థసారథి రెడ్డిపై దాడి చేసి గాయపరచిన ఏడుగురు నిందితులకు 5 సంవత్సరాల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రెండు వేలు జరిమాన విధిస్తు కర్నూలు అదనపు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి దివాకర్ బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిన్యాషన్ కథనం మేరకు 2021 సం॥ నవంబర్ 30వ తేదిన కర్నూలు టూ టౌన్ పరిధిలోని బంగారు పేటలో కె.సి. కెనాల్ కట్టకు పక్కన ప్రభుత్వ స్థలమును ఆక్రమించుకొని నిర్మించుకున్న అక్రమ కట్టడాలను తొలగించుటకు బందోబస్తుగా అప్పటి టూటౌనే సి. ఐ పార్థసారథి రెడ్డి, కోడుమారు సిఐ శ్రీధర్ వారి సిబ్బంది వెళ్లారు. సాయంత్రం 4 గంటల సమయములో ఏఅః తో ఆక్రమణలు తొలగిస్తుండగా కొంతమంది రాళ్ళతో పోలీసులపై దాడి చేయగా అందులో సిఐ పార్థసారథి రెడ్డికి రక్తగాయలు, ముగ గాయాలు అయ్యాయి, వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళి చికిత్స అనంతరం దాడి చేసిన వ్యక్తులపై టూటౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బంగారు పేటకు చెంచినది డి.లక్ష్మి, నీలిశికారి బెల్కి, ఔ. నరసింహలు, నీలిశికారి సుగుణ, ప్రసాద్, నిలిషికారి నాగయగి, సోలిషికారి బిగినిలపై అభియోగ పత్రాలు దాఖలు చేశారు. కేసు విచారణలో వారిపై నేరం రుజువుకావడంతో న్యాయమూర్తి నిందితులకు జైలు, జరిమానా విదిస్తూ తీర్పుచెప్పారు. ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యుటర్ జి. బాలరంగస్వామి వాదించారు

## కర్నూలు నుంచి భవిష్యత్తు క్రీడాకారులు తయారు కావాలి : డాక్టర్ శంకర్ శర్మ







కర్నూలు స్పోర్ట్స్, మే 21 (శ్రీచక్ర) :కర్నూలు నుండి భవిష్యత్తులో దేశం గర్వపడేలా క్రీడాకారులు తయారవుతారని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ ఆకాంక్షించారు. నగరంలోని బి.క్యాంపులో గల సిల్వర్ జూబ్లీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సబ్ జూనియర్ అండర్ 14 వాలీబాల్ క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ట్రోఫీల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ నగరంలో లేని విధంగా కర్నూలు నగరంలో క్రీడా కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇది మరింత ప్రచారం అయితే కర్నూలులో జాతీయ స్థాయి పోటీలు నిర్వహించే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం జరిగిన ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి వాలీబాల్ జట్లు పాల్గొనడం అభినందనీయమన్నారు. కర్నూలులో క్రీడల అభివృద్ధికి దాతలు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారని చెప్పారు. ఏ రంగంలో లేని విధంగా కుల మతాలకు అతీతంగా కలిసికట్టుగా ముందుకు సాగే ఏకైక రంగం క్రీడారంగం మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల గెలుపు ఓటములను సమానంగా తీసుకుంటారని, ఫలితంగా చిన్నచిన్న వైఫల్యాలకు ఆత్మహత్య లాంటి విపరీత నిర్ణయాలు తీసుకోకుండా క్రీడాకారులు ధైర్యంగా ఉంటారని తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసికంగా, శారీరకంగా, దృఢంగా ఉంటారని వివరించారు. క్రీడలను ప్రోత్సహించేందుకు తన వంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఏ వాలీబాల్ కోచ్ రవి, వ్యాయామ ఉపాధ్యాయుడు చిన్న సుంకన్న, పిఈటిలు తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరములు నిండిన యువత ఓటు నమోదు చేసుకోవాలి:జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య





కర్నూలు మే 21 (శ్రీచక్ర ): సంవత్సరములు నిండిన యువత ఓటు నమోదు చేసుకునేలా చూడాలని పాణ్యం పొలిటికల్ పార్టీ ప్రతినిధులకు జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పాణ్యం నియోజకవర్గ పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 18సంవత్సరములు నిండిన యువత ను మరియు ట్రాన్స్ జెండర్స్ ను గుర్తించి ఫామ్ 6 ద్వారా ఓటు నమోదు చేసుకునేలా చూడాలని పాణ్యం నియోజకవర్గ పొలిటికల్ పార్టీ ప్రతినిధులకు జాయింట్ కలెక్టర్ సూచించారు. ఇప్పటివరకు పాణ్యం నియోజకవర్గంలో 1177 డూప్లికేట్ ఓట్లను గుర్తించి తొలగించడం జరిగిందన్నారు. దాదాపు 500 నూతన ఓటర్లను నమోదు చేయడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలో 1200 ఓట్లు దాటి ఉన్నటువంటి పోలింగ్ స్టేషన్లను గుర్తించి, అదనముగా ఉన్న ఓటర్లను ఫార్మ్ 8 ద్వారా ఇతర పోలింగ్ స్టేషనులకు బదిలీ చేయడం జరుగుతుందన్నారు. ఓటరు నవెూదు కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని తెలియజేశారు. ప్రతి సంవత్సరం నవంబర్, డిసెంబర్, జనవరి, మాసాలలో ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. వివాహం చేసుకొని వెళ్లిన మహిళలు, ఉద్యోగరీత్యా ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు, వలసలు వెళ్లినవారు తమ ఓటును బదిలీ చేసుకోవచ్చు అని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. పొలిటికల్ పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బిఎల్వోలు సక్రమంగా విధులు నిర్వహించేలా చూడాలని, బి ఎల్ వో లు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లు వెరిఫికేషన్ జరిపి డూప్లికేట్ ఓట్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలని, నియోజకవర్గంలోని ట్రాన్స్ జెండర్స్ గుర్తించి వారికి ఓటు హక్కు కల్పించాలని, జాయింట్ కలెక్టర్ గారిని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రతినిధి మంజునాథ్, బీఎస్పీ పార్టీ ప్రతినిధి రామశేషయ్య, బిజెపి పార్టీ ప్రతినిధి నాగరాజు, సిపిఎం పార్టీ ప్రతినిధి రామకృష్ణ, ఐ ఎన్ సి పార్టీ ప్రతినిధి ఎస్ రజాక్ వల్లి, కల్లూరు తహశీల్దార్ ఆంజనేయులు, పాణ్యం తహశీల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి, గడివేముల తహశీల్దార్ వెంకటరమణ, ఓర్వకల్లు డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ జి అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

## అందరి జీవితాల్లో యోగా భాగం కావాలి

**జూన్ 21 వరకు జిల్లాలో నెల పాటు యోగాంధ్ర ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు**

**జూన్ 21 వ తేదీన పెద్ద ఎత్తున యోగా దినోత్సవం నిర్వహణ**

**నగరంలోని ఇండోర్ స్టేడియంలో యోగాంధ్ర కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా**











కర్నూలు, మే 21 (శ్రీచక్ర): యోగా అందరి జీవితాల్లో భాగం కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. బుధవారం నగరంలోని ఇండోర్ స్టేడియం లో యోగాంధ్ర క్యాంపెయిన్ కు శ్రీకారం చుడుతూ కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, అధికారులు పాల్గొన్నారు. యోగా శిక్షకులచే యోగాసనాలు అభ్యాసం చేయించారు..జిల్లా కలెక్టర్, నగర మేయర్, ఎస్పీ, ఇతర అధికారులు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 69వ సమావేశంలో 2014 సెప్టెంబర్ లో గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు జూన్ 21వ తేదీన అంతర్జాతీయ దినోత్సవం జరపాల్సిందిగా ప్రతిపాదించారని, ఈ ప్రతిపాదనను 177 దేశాలు ఆమోదించడం జరిగిందన్నారు.. 2015 సంవత్సరం నుండి ప్రతి ఏటా జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవంగాజరుపుకుంటున్నామ న్నారు. యోగా వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై ఈ రోజు నుంచి నెలరోజులపాటు విస్తృతంగా అవగాహన కల్పిస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జూన్ 21 వ తేదీన వైజాగ్ లో 5 లక్షల మందితో జరిగే యోగా కార్యక్రమంలో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి పాల్గొంటున్నారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగా ప్రయోజనాలు పొందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు.. యోగాంధ్ర క్యాంపెయిన్ ను ప్రారంభిస్తూ,ఈరోజు యోగాంధ్ర- కర్టెన్ రైజర్ కార్యక్రమం నిర్వహించుకుంటున్నామన్నారు. జిల్లాలో కూడా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. మే 21 నుండి 27 వరకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించి వారికి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు..మే 28 నుండి జూన్ 3 వరకు మండల స్థాయిలో మాస్టర్ ట్రైనర్ లకు శిక్షణ, జూన్ 4 వ తేది నుండి 16 వ తేదీ వరకు గ్రామ/వార్డు స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మే 27 వ తేది మాస్ ర్యాలీ,మే 28 వ తేదీన మండల స్థాయిలో ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలతో ఈవెంట్ నిర్వహించడం జరుగుతుందని, జూన్ 2వ తేదీన రంగోలి పోటీలను నిర్వహిస్తామని, జూన్ 18, 19 తేదీల్లో పాఠశాలల్లో, కళాశాలలో, యూనివర్సిటీ లలో యోగా కు సంబంధించిన పాటల పోటీలు, యోగా పెయింటింగ్ పోటీలు, యోగా వ్యాస రచన పోటీలు నిర్వహించబడతాయని, ఈ విధంగా ఈ నెల మొత్తం కార్యక్రమాలను ప్లాన్ చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు...యోగా వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని, ప్రజలందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగ స్వాములు కావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు..నగర మేయర్ బి.వై.రామయ్య మాట్లాడుతూ ఆరోగ్య భారతదేశం ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి యోగ దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం సంతోషదాయకం అని తెలిపారు.. జీవనశైలిలో యోగా చాలా ముఖ్యమన్నారు.. పాఠశాలల్లో కూడా యోగా క్లాస్ ను ప్రారంభిస్తే బాగుంటుందని సూచించారు.. యోగా వల్ల ఆరోగ్యంతో పాటు, చదువుల్లో, ఆటల్లో, అన్నింటిలోనూ చురుకుగా ఉండవచ్చని తెలిపారు. అందరూ యోగాను భాగం చేసుకోవాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ మే 21 నుండి జూన్ 21 వ తేదీ వరకు నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమాల షెడ్యూలు ను ప్రకటించారు.. ఈ నెలంతా జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు యోగాంధ్ర క్యాంపెయిన్ కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. యోగా కార్యక్రమాల్లో పాల్గొనే వారు యాప్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. యోగా వల్ల మానసిక ఆరోగ్యం సాధ్యమవుతుందని, ఒత్తిడి తగ్గి ప్రశాంతత లభిస్తుందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం యోగాసనాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారుఅంతకుముందు యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా నగరం లోని టౌన్ మోడల్ హైస్కూల్ లో యోగా ఉత్సవాలకు సంబంధించిన బెలూన్ ను కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్ ఎగురవేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, నగర మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, డి ఆర్వో వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్,డిఎంహెచ్వో శాంతి కళ, ఆయుష్ శాఖ డా.ప్రసాద్, యోగా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అవినాష్, యోగా శిక్షకులు మునిస్వామి, విజయ్ కుమార్, డా.ముంతాజ్ బేగం, గౌరీ, జిల్లా అధికారులు, అభ్యాసకులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు..


## మండల స్పెషల్ అధికారులు వారి బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలి

**ప్రతి వారం వెళ్ళి మండలాలకు వెళ్లి ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్షలు నిర్వహించాలి**

**ప్రతి నెలా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి హాజరు కావాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**





కర్నూలు, మే 21 (శ్రీచక్ర): మండల స్పెషల్ అధికారులు వారి బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని, ప్రతి వారం మండలాలకు వెళ్లి ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో మండల స్పెషల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు నెలల్లో ఎన్ని రోజులు మండలాలకు వెళ్లారు? త్రాగునీరు సమస్య ఉందా, పారిశుద్ధ్యం ఎలా ఉంది, పాజిటివ్ పర్సెప్షన్ ఎలా ఉంది, జిఎస్డబ్ల్యూఎస్ సర్వీసులు, హౌసింగ్ పరిస్థితి ఏంటి, ఉపాధి హామీ పనులు ఎలా జరుగుతున్నాయి, ఎక్కడైనా సమస్యలు గుర్తించారా అని మండల స్పెషల్ అధికారులను ప్రశ్నించారు..మండల స్పెషల్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రతి వారం మండలాలకు వెళ్లి అన్ని ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సమీక్ష చేయాలన్నారు..తాగునీరు, పారిశుధ్యం, హౌసింగ్, పాజిటివ్ పర్సెప్షన్,జిఎస్డబ్ల్యూఎస్ సర్వీసులు, తదితర అంశాలపై తప్పనిసరిగా సమీక్ష చేయాలన్నారు. ఎక్కడైనా నిర్దిష్ట సమస్య ఏమైనా ఉంటే వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మండల స్పెషల్ అధికారులను ఆదేశించారు.. ఏమైనా ఇంకా పెద్ద సమస్యలు ఉంటే తన దృష్టి కి కూడా తీసుకొని రావాలన్నారు. ప్రతి నెలా 16 ప్రభుత్వ అంశాల అమలు మీద ఐవిఆర్ ఎస్ ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించడం జరుగుతోందని, ప్రజాభిప్రాయం వ్యతిరేకత వ్యక్తమైతే వాటిని సరిచేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మండల స్పెషల్ అధికారులను ఆదేశించారు..ఈ అంశంపై సమీక్షలు నిర్వహించి, నివేదికలు పంపించాలని కలెక్టర్ మండల స్పెషల్ అధికారులను ఆదేశించారు.. తహసిల్దార్, ఎంపీడీవో లతో సమన్వయం చేసుకుంటూ మండలంలో జరుగుతున్న పనులలో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ మండల స్పెషల్ అధికారులను ఆదేశించారు.. మండల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించే సమయంలో ఖచ్చితంగా మీకు కేటాయించిన మండలం నుండే వీడియో కాన్ఫరెన్స్ కి హాజరు కావాలని కలెక్టర్ మండల స్పెషల్ అధికారులను ఆదేశించారు.. మండలాలలో ప్రభుత్వ పథకాల పురోగతి ఏ విధంగా ఉందని నెలసరి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ మండల స్పెషల్ అధికారులను ఆదేశించారు...ప్రతి నెలా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు..ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు మండల స్పెషల్ అధికారి తప్పకుండా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు..ప్రతి వారం మండల స్పెషల్ అధికారులతో సమావేశం నిర్వహించాలని కలెక్టర్ జిల్లా పరిషత్ సీఈఓ ను ఆదేశించారు... మండల స్పెషల్ అధికారిగా ఉన్నప్పటికీ గత 2 నెలల నుండి తనకు కేటాయించిన నందవరం మండలానికి వెళ్లి మండల పురోగతి పై సమీక్ష నిర్వహించలేదని నందవరం మండల స్పెషల్ అధికారి, పరిశ్రమల శాఖ ఇంచార్జి జిఎం ను సంజాయిషీ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు .వేదవతి నదికి వరద వచ్చిన పరిస్థితుల్లో సంబంధిత మండలాల స్పెషల్ అధికారులు విజిట్ చేసి రెవెన్యూ అధికారులతో కలిసి పరిస్థితిని సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు..సమావేశంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, మండల స్పెషల్ అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పత్తికొండ ఆర్డీఓ భరత్ తదితరులు పాల్గొన్నారు..

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
గురువారం 22 మే 2025

# శ్రీ హనుమాన్ విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయండి

కోట మే 21(శ్రీచక్ర) : నేడు 22వ తేది గురువారం శ్రీ హనుమాన్ జయంతి పర్వదినం సందర్భంగా హనుమాన్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగిందని బీజేపీ మాజీ మండల అధ్యక్షులు వాసు తెలిపారు. ఈ మేరకు22వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు కోట శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం ప్రాంగణం నుండి బయలుదేరే ఈ ర్యాలీ గాంధీ బొమ్మ దాదారాయ గుంట రవి నగర్ ఆర్టీసీ బస్టాండ్ పడమర వీధి హరిజనవాడ కరణాల వీధి మీదుగా తిరిగి శ్రీ వీరాంజనే య స్వామి దేవస్థానం వద్దకు చేరుతుందన్నారు. ఈ విజయోత్సవ ర్యాలీలో టూవీలర్లు ఆటోలు ఉన్నవారు ఈ విజయోత్సవ ర్యాలీలో స్వయంగా పాల్గొని వీరాంజనేయ స్వామి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరుచున్నామని తెలిపారు.

### అనారోగ్యంతో ఉన్న చెంగయ్య కు 10 వేల రూపాయలు ఆర్థికసాయం..., యు.కస్తూరయ్య యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు...,



కోట మే 21 (శ్రీ చక్ర) : కోట మండలంలోని దళితవాడ కు చెందిన కోప్పల చెంగయ్య కొన్ని రోజులు నుండి అనారోగ్యంతో ఉండడంతో సమాచారం తెలుసుకున్న జరుగుమల్లి గ్రామానికి చెందిన ఉలసల. కస్తూరయ్య యాదవ్ స్పందించి మానవతా దృక్పధతో తన వంతు సహాయార్ధంగా 10 వేల రూపాయలు ఆ కుటుంబ సభ్యులు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమా మహేష్ ఉన్నారు.

## ఎమ్మెల్యే సునీల్ కుమార్ ని కలిసిన మాజీ ఈడీ కార్పొరేషన్ డైరెక్టర్ నాసిన.అనితా మనోహర్



కోట మే 21(శ్రీచక్ర): కోట మండలంలోని ఉత్తమనెల్లూరు గ్రామానికి చెందిన మాజీ ఈడికార్పొరేషన్ డైరెక్టర్ నాసిన అనిత మనోహర్ తెలుగుదేశం పార్టీ నాయకులుచిల్లకూరు దసరధరామిరెడ్డి ఆధ్వర్యంలో గూడూరు శాసన సభ్యులు డాక్టర్పాశంసునీల్కుమార్వారినివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అంతేకాకుండా టీడీపీ పార్టీలోకి రావడంతో వారిని ఎమ్మెల్యే సునీల్ కుమార్ అభినందించారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో మనోహర్,సతీష్ లు ఉన్నారు.

### రాష్ట్ర పర్యాటక, గృహా నిర్మాణ శాఖల ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ కు పుష్పగుచ్చాన్ని అందజేసిన జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి






భీమవరం మే 21 శ్రీచక్ర పశ్చిమగోదావరి జిల్లాలో రెండు రోజులు పర్యటన నిమిత్తం బుధవారం భీమవరం బివి రాజు అతిథి గృహానికి విచ్చేసిన రాష్ట్ర పర్యాటక, గృహా నిర్మాణ శాఖల ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ కు జిల్లా కలెక్టరుచదలవాడనాగరాణిపుష్పగుచ్చాన్ని అందజేసి స్వాగతం పలికారు. అజయ్ జైన్కుస్వాగతంపలికిన వారిలో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, బివి రాజు విద్యా సంస్థల ప్రతినిధులు, తదితరులు వున్నారు.

### పని భారం తగ్గించాలని తాహసిల్దార్కి విఆర్వోలు వినతిపత్రం.

కాజులూరు, మే 21(శ్రీచక్ర) రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన కొత్త జీవో ప్రకారం వీఆర్వోలకు పని భారం పెరుగుతుందని ఆ భారం తగ్గించాలని కాజులూరు తాసిల్దార్ కి మండల వీఆర్వోలు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు బుధవారం కాజులూరు తాసిల్దార్ కార్యాలయంలో మండల వీఆర్వోల సంఘం అధ్యక్షులు మాస్వరపు ఈశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు సంఘం ప్రతినిధులుతో కలిసి వివరాలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మండల విఆర్ఓ సంఘం అధ్యక్షుడు ఈశ్వరరావు మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా జీవో నెంబర్ 4 ప్రకారం రెండు సచివాలయాలను ఒక్క క్లస్టర్ గా మార్చుట వలన ప్రస్తుతం ఉన్న ఉన్న వీఆర్వో లలో సగం మంది వీఆర్వో లు తగ్గిపోతున్నారని అన్నారు .ఇప్పటికే సచివాలయాల్లో ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు 95% ల ద్వారా మాత్రమే పరిష్కరించబడుతూన్నాయని కావున ఇలా రెండు సచివాలయాలకు ఒక విఆర్వో ని నియమించడం వల్ల అధిక పనిభారం పడుతుంది దీంతో ప్రతి సచివాలయం నకు ఒక విఆర్వో ని ఉంచాలని రాష్ట్ర సంఘం పిలుపు మేరకు కాజులూరు తహసీల్దార్ ఠాగూర్ కి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో కాజులూరు మండల అధ్యక్షుడు ఎం. ఈశ్వరరావు, విష్ణువు, సూర్యనారాయణ, శ్రావణి కుమారి, శివ కుమార్ మండల విఆర్ఓలు పాల్గొన్నారు.



## దీపం పథకం లబ్ధిదారులతో పథకం ప్రయోజనాలను వివరించిన రాష్ట్ర పర్యాటకం, గృహ నిర్మాణం శాఖల ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ లబ్ధిదారుల గృహంలో స్వయంగా టీ కాచి లబ్ధిదారులకు అందజేసి, తాను సేవించిన అజయ్ జైన్...





భీమవరం: మే 21, (శ్రీ చక్ర)దీపం పథకం పేదింటి మహిళల్లో వెలుగులు నింపిందని రాష్ట్ర పర్యాటకం, గృహ నిర్మాణం శాఖల ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ అన్నారు. బుధవారం రాష్ట్ర పర్యాటకం, గృహ నిర్మాణం శాఖల ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణం దుర్గాపురంలో దీపం పథకం లబ్ధిదారుని ఇంటికి వెళ్లి దీపం పథకం ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. పేద మహిళలకు ఆర్థిక ప్రయోజనం సమకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం దీపం పథకాన్ని ప్రవేశపెట్టిందని, సంవత్సరానికి మూడు సిలిండర్లను ఉచితంగా అందజేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. లబ్ధిదారుని గృహంలో స్వయంగా గ్యాస్ స్టవ్ ను వెలిగించి టీకాచి లబ్ధిదారునికి స్వయంగా అందజేయడంతో లబ్ధిదారు చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి స్పెషల్స్ సీఎస్ అజయ్ జైన్ కాచిన టీ తాగి చాలా రుచికరంగా పెట్టారని అభినందించారు.

## అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనలో వైసిపి ఇన్చార్జి సూర్య ప్రకాష్



కాజులూరు, మే 21 (శ్రీచక్ర)మండల కేంద్రమై కాజులూరు గ్రామంలో శ్రీ రామ్ నగర్ కాలనీలోజరిగిన అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమ యువజన విభాగం అధ్యక్షులు, రామచంద్రపురం నియోజకవర్గ వైయస్సార్సీపి ఇంచార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ పాల్గొన్నారు. ఈమేరకు ఆయన మండలానికి చెందిన పలువురు వైయస్సార్సీపీ శ్రేణులతో కలిసి ఆంజనేయ స్వామి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలోమండల వైయస్సార్ సిపి అధ్యక్షులు పిల్లి కృష్ణమూర్తి, యాళ్ల సత్తిబాబు ,పోతు శ్రీను ,మాస్టర్, పలువురు వైయస్సార్ సిపి శ్రేణులు,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలు అమలుకు జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తున్నది

### భీమవరం ప్రాంతీయ ఆసుపత్రి సేవల భేష్ అంగన్వాడి చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించడం పై మరింత శ్రద్ధ చూపాలి చౌక డిపోల ద్వారా పేదలకు నిత్యవసర వస్తువులు సకాలంలో అందించాలి రాష్ట్ర పర్యాటక, గృహ నిర్మాణ శాఖల ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్...







భీమవరం మే 21 శ్రీ చక్ర రాష్ట్ర పర్యాటక, గృహానిర్మాణ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ బుధవారం భీమవరం పట్టణంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా భీమవరం ప్రాంతీయ ఆసుపత్రి, గునుపూడి ఇందిరా గాంధీ పురపాలక సంఘం ప్రత్యేక ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రం, నాచు వారి సెంటర్లో ప్రభుత్వ చౌక డిపో దుకాణమును అజయ్ జైన్, జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా క్షేత్రస్థాయిలో సందర్శించారు. తొలుత ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఓపిలో రిజిస్టర్లను పరిశీలించారు. రోజుకు ఎంతమంది పేషెంట్లు వస్తుంటారు అని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలను అందిస్తున్న అన్ని వార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలు మరియు మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో ఏ విధంగా అమలు జరుగుతున్నాయో పరిశీలించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రెండు, మూడు జిల్లాలకు ఒక సీనియరు ఐఏయస్ అధికారిని నియమించడం జరిగిందని, దీనిలో భాగంగా ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు తాను ప్రత్యేక అధికారిగా పర్యటించడం జరుగుచున్నదని తెలిపారు. ఈ పర్యటనల ముఖ్య ఉద్దేశం ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, చౌక ధరల దుకాణాలు, ధాన్యం సేకరణ, తదితర పథకాలు నిర్వహణ ఏ విధంగా ఉన్నవి, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏవైనా ఉన్నాయా తెలుసుకొని పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఈ రోజు భీమవరం ప్రాంతీయ ఆసుపత్రిని సందర్శించడం జరిగిందని ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, ఆస్పత్రి వైద్యాధికారులు, సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆస్పత్రిలో రోగులకు అవసరమైన మేరకు మందులు అందుబాటులో ఉన్నాయని, ఆసుపత్రికి సంబంధించిన నిధులు సంతృప్తి కరంగా ఉన్నాయని, ఎక్కడ ఏటువంటి లోటు లేకుండా రోగులకు సేవలు అందుతున్నాయి అన్నారు. ఆస్పత్రి ప్రాంగణంలో మరో నూతన భవనం నిర్మాణంలో ఉందని దానికి సంబంధించి ఏమైనా అదనంగా నిధులు అవసర మైతే రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి నిధులు మంజూరుకు తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్రం పరిశీలన. పట్టణంలో గునుపూడిలో ఇందిరా గాంధీ పురపాలక సంఘం ప్రత్యేక ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రము పనితీరును పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడారు పిల్లలకు పౌష్టికాహారం లోపము లేకుండా చూడాలన్నారు. చిన్నారుల హాజరపట్టిని పరిశీలించారు. పిల్లలు వయసుకు తగ్గ బరువు ఉన్నారా లేదా అని ఆరా తీసి బరువును తూయించి పరిశీలించారు. అంగన్వాడి చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించడం పై మరింత శ్రద్ధ చూపాలని అన్నారు. ప్రభుత్వ చౌక డిపో దుకాణము తనిఖీ. భీమవరం పట్టణంలో నాచువారి సెంటర్ నిర్వహిస్తున్న ప్రభుత్వ చౌక డిపో నెంబరు 18 పరిశీలించారు. ప్రభుత్వం చౌక డిపోల ద్వారా అందించే సరుకుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పేదలకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర సరుకులను సకాలంలో అందించాలని చౌక డిపో డీలర్ ను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం శాసనసభ్యులు మరియు పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాతారాణి, డ్వామా పిడి డా.కె.సి.హెచ్. అప్పారావు, జిల్లా టూరిజం అధికారి ఏ.వి. అప్పారావు, జిల్లా గృహ నిర్మాణ శాఖ ఇన్చార్జి పిడి జి.పిచ్చియ్య, ఇఇ బి.వెంకట రమణ, డియస్ వో యన్.సరోజ, తహశీల్దారు రావి రాంబాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐతపూడిలో భారీగా బంగారం చోరీ...!

### కేసు నమోదు ,డాగ్ స్క్వాడ్ తో శోదాలు సంఘటన స్థలాన్ని పరిశీలించిన డి.ఎస్.పి





కాజులూరు , మే 21 (శ్రీచక్ర)గొల్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కుటుంబం తీర్థయాత్రలకు వెళ్లడంతో ఈనేపద్యంలో సుమారు 140 కాసులు బంగారం చోరీ చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. దీంతో విషయం తెలుసుకున్న కాకినాడ డీఎస్పీ దేవరాజ్ పాటిల్ మానిష్, సి ఐ చైతన్య కృష్ణ, గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ లు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని గమనించి వివరాలు సేకరించారు. ఎస్సై మోహన్ కుమార్ కథనం ప్రకారం కాజులూరు మండలం ఐతపూడి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొల్లు వెంకటేశ్వర రావు తన భార్యతో ఈనెల 15వ తెదిన బుధవారం బయలుదేరి తిరుపతి వెళ్లి 20వతేది మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చే సరికి వేసిన తలుపులు వేసినట్టే ఉండి ఇంట్లోనే ఉన్న ఇనుప బీరువా నుండి సుమారు 140 గ్రాముల బంగారం చోరీ కి గురైయ్యింది దీంతో వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు గొల్లపాలెం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ ఐ మోహన్ కుమార్ తెలిపారు. అయితే ఈచోరికి పాల్పడిన అగంతకులు కేవలం ఒక ఇనుప భీరువానే టార్గెట్ చేసి మరో చోట నున్న బంగారం,వెండి వస్తువులను వదిలి వెళ్ళడంతో చోరిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అదేవిదంగా ఇంటి వెనుక ఉన్న సిసి కెమేరాను సైతం దొంగలు తీసుకువెళ్ళి పోవడంతో ఇక్కడ చోరి జరిగిన పరిస్థితి ఆలోచిస్తే ఎవరో పూర్తిగా ఆ కుటుంబం స్థితి గతులు తెలినవారై ఉండవచ్చునని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏదిఏమైనా డాగ్ స్క్వాడ్ , క్లూజ్ ఆధారాల ద్వారా పోలీసులు విచారణలో తేలాల్సి వుంది. సంఘటనా స్థలాన్ని కాకినాడ దేవరాజ్ పాటిల్ మానిష్, కాకినాడ రూరల్ సి ఐ చైతన్య కృష్ణ సంఘటన జరిగిన ప్రదేశాన్ని సందర్సించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే సంఘటనా స్థలంలో డాగ్ స్క్వాడ్, క్లూజ్ టీంలు ద్వారా వివరాలు, ఆధారాలు సేకరించడం జరిగిందని గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# కళా జాతాలతో వీధి నాటకాల ద్వారా హెచ్ఐవి పై అవగాహన.

రామచంద్రాపురం, మే 21( శ్రీచక్ర)విజయవాడకు చెందిన ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంసథ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, జిల్లా లెప్రసీ మరియు ఎయిడ్స్ టిబి ఆఫీసర్ డాక్టర్ భరత్ లక్ష్మి సంయుక్తంగా నిర్వహిస్తున్న కళాజాత బృందాలతో వీధి నాటకముల ద్వారా హెచ్ ఐ వి,ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం డా: బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురం రాజీవ్ గృహకల్ప నందు కళాజాత కార్యక్రమం నిర్వహించారు. పట్టణ,గ్రామలలో వీధి నాటకం ద్వారా హెచ్ ఐ వి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది? ఎలా వ్యాపించదు ? రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఎలాగా సమాజంలో కలిసి జీవించాలి. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి , సుఖ వ్యాధులు సిఫిలిస్,గనేరియా మొదలైన వ్యాధుల కు చికిత్స విధానం గురించి, కండోమ్ యొక్క ఉపయోగాలు గురించి ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి రామచంద్రాపురం ఐ.సి.టి.సి కౌన్సిలర్ బేబి శిరీష మాట్లాడుతూ హెచ్ ఐ వి,ఎయిడ్స్ గురించి, ఎ ఆర్ టి మందులు సిడి4 టెస్టింగ్, వైరల్ లోడ్ టెస్టులు తదితర వాటి గురించి తెలిపారు. మరింత సమాచారం కొరకు దగ్గర లో ఉన్న రామచంద్రాపురం ప్రభుత్వ ఆసుపత్రి లో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. ఎస్.ఆర్.సి. కౌన్సిలర్ నాగన్న, జన కళ్యాణ్ వెల్ఫేర్ స్వచ్ఛంద సేవా సంస్థ దొరబాబు,లక్ష్మి,ఆపార్టమెంట్ ప్రజలు మరియు ఎమ్మెల్యే హెచ్ పి సింధు ,ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



# వై నాట్ పులివెందుల...

కడప, మే 21, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ సొంత జిల్లా కడప గడపలో అడుగుపెట్టి తన సత్తా చాటిన టీడీపీ..ఇప్పుడు ఏకంగా తన నియోజకవర్గం పులివెందులలో అడుగుపెట్టి ఆ పార్టీ పునాదులు లేకుండా చేసేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు రాజకీయ వ్యూహాలకు మరింత పదును పెడుతున్నారట. దీంతో కడప జిల్లా రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయన్న టాక్ రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది.జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో ఇప్పుడు టీడీపీ రీసౌండ్ చేస్తుందన్న వార్తలు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిగ్గా మారాయి. ఎందుకంటే వైఎస్సార్ అంటే పులివెందుల, పులివెందుల అంటే వైఎస్సార్ అన్న పేరు నేటికీ అక్కడ కొనసాగుతోంది. కానీ తాజా పరిస్థితులు అందుకు భిన్నంగా మారుతున్నాయనే చర్చ జిల్లా రాజకీయాల్లో నడుస్తోంది. 4 దశాబ్దాలుగా వైఎస్ ఫ్యామిలీ కంట్రోల్ లో నడుస్తున్న పులివెందులలో ఇప్పుడు పరిస్థితి కాస్త చేంజ్ కనబడుతోంది.రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా పులివెందుల ప్రజలు మాత్రం వైఎస్ ఫ్యామిలీ వెంటే నడిచారు. వైఎస్ వివేకానంద రెడ్డి మొదలుకొని వైఎస్సార్, వైఎస్ జగన్, వైఎస్ అవినాష్ రెడ్డి కేవలం వైఎస్ ఫ్యామిలీని సపోర్ట్ చేస్తున్న జనం ఇప్పుడు ఒక్కసారిగా మార్పుకోసం చూస్తున్నట్టు జోరుగా ప్రచారం జరుగుతోంది. వైఎస్ వివేకా మృతి తర్వాత పులివెందులలో చాలా మార్పులు వచ్చాయట. ఆయన మరణం తర్వాత వైసీపీ ఏపీలో అధికారాన్ని కోల్పోయిందివైఎస్ వివేక మరణం తర్వాత కడప జిల్లాలోనే కాదు..జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల ప్రజల్లో కూడా మార్పు మొదలైందట. మార్పు కావాలంటూ కోరుకుంటున్న జనం ఆ దిశగా అడుగులు వేస్తున్నారట. సరిగ్గా ఇదే అవకాశాన్ని అందిపుచ్చుకున్న కూటమి పులివెందులపై స్పెషల్ ఫోకస్




పెంచిందట. జగన్ సొంత ఇలాకాలో ఫ్యాన్ పార్టీని దెబ్బకొట్టి సైకిల్ పవర్ ఏంటో చూపించాలన్న ఆలోచనతో టీడీపీ అధినేత చంద్రబాబు సరికొత్త పొలిటికల్ స్కెచ్ వేశారని సమాచారం. 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన జగన్?టీడీపీ అధినేత చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో తన పవర్ చూపించాడు.ఇప్పుడు చంద్రబాబు కూడా అలాంటి మైండ్ గేమ్ నే మొదలుపెట్టి పులివెందులపై ఫోకస్ పెట్టారట. ఇప్పటికే పులివెందుల నుంచి ఎమ్మెల్సీని గెలిపించుకొని ఉపుమీదున్న పార్టీలోకి మరింత మంది లీడర్లను కడప వేదికగా ఆహ్వానించడానికి రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే పులివెందుల మున్సిపాలిటీలో ఇద్దరు కౌన్సిలర్లు పార్టీ మారగా..మరికొంతమంది కూడా అదే దారిలో ఉన్నట్లు టాక్ విన్పిస్తోంది.మహానాడు వేదికగా పులివెందులలో వైఎస్ ఫ్యామిలీకి సన్నిహితులైన వారంతా ఇప్పుడు చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరబోతున్నారట. నలుగురు కౌన్సిలర్లు, ముగ్గురు ఎంపిటిసిలు, ఇద్దరు సర్పంచ్ లతో పాటు మరో ముఖ్య నేత సైకిలెక్కుతున్నట్టు పులివెందులలో సౌండ్ విన్పిస్తోంది. ఐతే వైసీపీ నేతలు చేజారిపోకుండా జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా..నేతలు మాత్రం పార్టీ మారేందుకే సిద్ధమయ్యారన్న చర్చ నడుస్తోంది. మహానాడు వేదికగా?పులివెందులలో వైసీపీని ఖాళీ చేసేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు చక్రం తిప్పబోతున్నారన్న వార్త ఆపార్టీలో ఫుల్ జోష్ ను నింపుతోందట. ఇదే నిజమైతే పులివెందులలో కూడా వైసీపీకి ఎదురీత తప్పదా అన్న వార్తలు విన్పిస్తున్నాయి. అయితే చంద్రబాబు వేసే రాజకీయ వ్యూహాలను జగన్ ఎలా ఎదుర్కోబోతున్నారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారుతోంది. బాబు వేసే పొలిపటికల్ స్కెచ్ లకు ధీటుగా ఎలా అడుగులు ముందుకు వేయబోతున్నారనేది చూడాలి

# అందుబాటులోకి పురమిత్ర సేవలు

విజయవాడ, మే 21ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణలో ఉన్న రెండు పౌర ఫిర్యాదుల పరిష్కార వేదికల మధ్య పోటీతో ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతున్నాయి. ప్రధానంగా కార్పొరేషన్లు, మునిసిపాలిటీల్లో పౌర సేవల కోసం మునిసిపల్ శాఖ కొద్ది నెలల క్రితం తెచ్చిన పురమిత్ర యాప్ గంటల్లో సమస్యలు పరిష్కరిస్తోంది.ఆంధ్రప్రదేశ్‌లో పౌర ఫిర్యాదుల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కొద్ది నెలల క్రితం అందుబాటులోకి తెచ్చిన పురమిత్ర యాప్ ప్రజలకు నాణ్యమైన పౌర సేవల్ని అందించడంలో తోడ్పడుతోంది.పారిశుధ్యం, తాగునీరు, డ్రైనేజీలు, వీధి దీపాలు ఎవరికైనా కనీస అవసరాలు.. పట్టణ ప్రాంతాల్లో పన్నులు వసూలు చేసేందుకు ఉండే ఉత్సాహం పౌర సేవల విషయంలో ఉండదు. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో మెరుగైన పౌర సేవల కోసం మొబలై? అప్లికేషన్‌ను పురపాలక శాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది.పుర మిత్ర యాప్‌లో మొబైల్ నంబర్‌తో రిజిస్టర్ చేసుకుంటే చాలు ఫిర్యాదిదారుడు ఎక్కడి నుంచైనా ప్రజా సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు అవకాశం కల్పించారు. శానిటేషన్, పబ్లిక్ హెల్త్, తాగునీటి సరఫరా, టౌన్ ప్లానింగ్, పట్టణ పేదరిక నిర్మూలన, మునిసిపాలిటీల్లో పరిపాలనా వ్యవహారాలు, ఇంజనీరింగ్, స్ట్రీట్ లైటింగ్, రెవిన్యూ వంటి అంశాలపై నేరుగా ఫిర్యాదు చేసేందుకు అవకాశం కల్పించారు.రాష్ట్రంలోని 95 మున్సిపాలిటీలు ఉన్నాయి. అందులో 17 మున్సిపల్ కార్పొరేషన్లు, 78 మున్సిపాలిటీలు ఉన్నాయి.పట్టణ ప్రజలు పౌర సేవల కోసం మున్సిపల్ కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వచ్చేది. గంటల తరబడి క్యూ లైన్లలో వేచి ఉండాల్సి వచ్చేది. ఏ చిన్న అవసరం వచ్చినా మునిసిపల్ కార్యాలయాలను, సచివాలయాలను ఆశ్రయించాల్సి వచ్చేది.మున్సిపల్ కార్యాలయాలకు, గ్రామ సచివాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఫిర్యాదు చేసిన

## గంటల్లో సమస్యలు పరిష్కారం

వెంటనే పరిష్కరించేలా పురమిత్ర యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఫిర్యాదును 12 నుంచి 24 గంటల వ్యవధిలోనే పరిష్కరించేలా ఏర్పాట్లు చేశారు.ప్రస్తుతం పురమిత్ర యాప్‌లో శానిటేషన్ అండ్ పబ్లిక్ హెల్త్ విభాగంలో 53రకాల సేవలు, తాగునీటి సరఫరాపై నాలుగు రకాల సేవలు, టౌన్ ప్లానింగ్ విభాగంలో 13 రకాల సేవలు, పట్టణ పేదరిక నిర్మూలనలో 12 రకాల సేవలు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ సంబంధిత సేవల్లో 6 రకాలు, ఇంజనీరింగ్ విభాగంలో 16 రకాల సేవలు, స్ట్రీట్ లైట్స్ సమస్యలు 3 రకాలు, రెవిన్యూ సంబంధిత సేవల్లో 12 రకాల సేవల్ని అందుబాటులోకి తెచ్చారు. అన్ని విభాగాల్లో కలిపి 100కు పైగా పౌర సేవల్ని తక్షణమే అందించేలా ఏర్పాటు చేశారు.పురపాలికల్లో ప్రజా సమస్యలపై అధికార యంత్రాంగం తక్షణం స్పందించేలా ఇప్పటికే అన్ని మునిసిపాలిటీలు, కార్పొరేషన్లకు ఫిర్యాదులు అందేలా ఏర్పాట్లు చేశారు. ప్రజలు ఫిర్యాదులు చేసేందుకు, నేరుగా ఫోటోలను అప్‌లోడ్ చేసేందుకు యాప్‌లోనే ఫోటోలు తీసేందుకు అవకాశం కల్పించారు. ఫిర్యాదులను టెక్ట్స్, వాయిస్ మెసేజీల రూపంలో పంపొచ్చు. సమస్య తీవ్రతను బట్టి తక్షణం స్పందించేలా అధికార యంత్రాంగానికి అవగాహన కల్పించారు."పుర మిత్ర" యాప్‌ను ప్లేస్టోర్‌లోకి వెళ్లి డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఆ తర్వాత దానిని మొబైల్ నంబర్‌తో రిజిస్టర్ చేసుకోవాలి. యాప్‌ను అన్ని వర్గాల ప్రజలు వినియోగించేలా సులువుగా అర్థమయ్యేలా డిజైన్ చేశారు.ఏపీలో పౌర సేవలపై ఫిర్యాదులను స్వీకరించేందుకు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ అందుబాటులో ఉంది. పీజీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖల్ని సమన్వయం చేస్తుంది. పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేయడానికి వెబ్‌సైట్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది.పీజీఆర్ఎస్‌తో పోలిస్తే పురమిత్ర అప్లికేషన్ ద్వారా ఫిర్యాదుల పరిష్కారం వేగంగా జరుగుతోంది. వీధి దీపాలు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా వంటి ఫిర్యాదులను కార్పొరేషన్ల పరిధిలో గంటల వ్యవధిలోనే పరిష్కరిస్తోంది.గతంలో ప్రజా సమస్యలపై గ్రామ, వార్డుసచివాలయాలకు అనుబంధంగా పనిచేసిన వాలంటీర్ల దృష్టికి తీసుకు వెళితే వారి ద్వారా సచివాలయ సిబ్బంది మునిసిపల్ సేవల్ని అందించే వారు. ప్రస్తుతం ఎవరి ప్రమేయం లేకుండా నేరుగా సమస్యను నమోదు చేస్తే వాటిని పరిష్కరించేలా మొబైల్ యాప్ పని చేస్తోందిపురపాలక శాఖ పురమిత్ర యాప్ ద్వారా అందిస్తున్న సేవలు ఇతర ప్రభుత్వ శాఖలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. రెవిన్యూ, సివిల్ సప్లైస్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, కమర్షియల్ టాక్సెస్ వంటి ప్రభుత్వ శాఖల్లో ఇప్పటికీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ప్రస్తుతం ఏపీలో మెటా భాగస్వామ్యంతో వాట్సాప్‌లోనే పౌర సేవలు అందుతున్నాయి.

# మత్తెక్కిస్తారు... మైమరిపిస్తారు..దోచేస్తారు..

విజయవాడ, మే 21 అమ్మాయిలతో మాట్లాడాలంటే భయమా? వెంటనే మీ పిరికితనాన్ని పక్కనపెట్టేయండి.. ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని.. మీకు నచ్చిన అమ్మాయిలతో చాటింగ్ చేసేయండి.. అంటూ.. మత్తుగా అందమైన అమ్మాయిలు మాటలు చెబుతారు. ఆ మాయమాటల వలలో పడి ఎందో విద్యార్థులు, ఉద్యోగులు జేబులు గుల్ల చేసుకుంటున్నారు.మత్తెప్రేమగా మాటలు కలపుతారు. నెమ్మదిగా డేటింగ్‌కి పిలుస్తారు. చివరికి చీటింగ్ చేస్తారు. మోసాలే లక్ష్యంగా యాప్‌లోని మహిళలు, నిర్వాహకులు మోసాలకు పాల్పడుతున్నారు. ఇటీవల కొన్నిచోట్ల నిలువుదోపిడీకి గురై యువకులు బలవన్మరణానికి పాల్పడిన ఘటనలు ఉన్నాయి. ఉద్యోగులు, వ్యాపారులు, సమాజంలో పలుకుబడి ఉన్న వ్యక్తులు, చదువుకునే విద్యార్థులే వీరి బార్గెట్.ఖాళీగా ఉన్నాం కదా... బోర్ కొడుతుందనో.. సరదాగా చాటింగ్‌కు దిగారా? ఇక అంతే సంగతులు. ఒక్కసారి వారి మాయలో పడితే.. రకరకాలుగా టార్చర్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నారు. వైజాగ్‌కు చెందిన ఓ ఇంజనీర్‌కు డేటింగ్ యాప్‌లో ఓ మహిళ పరిచమైంది. తనది హైదరాబాద్ అని పరిచయం చేసుకుంది. ఆ తర్వాత ఇద్దరు వీడియో కాల్ వరకు వచ్చారు. అన్నింటినీ ఆమె తన ఫోన్లో రికార్డు చేసింది. ఇక బెదిరింపులకు దిగింది. బంధువులు, స్నేహితులను ట్యాగ్ చేసి సోషల్ మీడియాలో ఆ వీడియోలు పెడతానని బెదిరించి.. అతని నుంచి ఏకంగా రూ.28 లక్షలు వసూలు చేసింది.ప్రస్తుతం అనేక రకాల చాటింగ్, డేటింగ్ యాప్‌లు మార్కెట్లో ఉన్నాయి. మెసేజ్‌లకు నగదు చెల్లిస్తే.. కొంత సమయం వరకు అమ్మాయిలు చాటింగ్ చేస్తారు. సమయం అయిపోయన తర్వాత అందులో డబ్బులు పెట్టి కాయిన్స్ కొనాల్సి ఉంటుంది. అలా కాయిన్స్ కొంటే.. మెసేజ్ చాటింగ్, వీడియో చాటింగ్ ఇలా వివిధ రకాలుగా ఆప్షన్స్ వస్తాయి. ఇక్కడి నుంచి డబ్బులు కాజేయడం ప్రారంభమవుతుంది. యాప్ నిర్వాహకులు అమ్మాయిలను నియమించుకొని.. జీతం తోపాటు వారికి కస్టమర్ నుంచి వచ్చిన డబ్బులో కమిషన్ కూడా ఇస్తున్నారు. ఇలా పెద్దఎత్తున చాటింగ్, డేటింగ్ పేరుతో మాఫియా నడుపుతున్నారు. యాప్‌లో వీడియో కాల్ చేయాలని యువతులు, మహిళలు రెచ్చగొడతారు. వారు చెప్పినట్లు

# బెంగళూరుకు వందే భారత్ ట్రైన్...



తిరుపతి, మే 21 విజయవాడ - బెంగుళూరు మధ్య త్వరలో వందే భారత్ రైలు పరుగులు తీయనుంది. ఇప్పటికే పాలనాపరమైన అనుమతులు లభించగా, ట్రైన్ సర్వీస్ ప్రారంభించడంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. విజయవాడ నుంచి తిరుపతి మీదుగా 9గంటల్లోనే బెంగుళూరు చేరుకునేలా ప్రయాణ సమయాన్ని ఖరారు చేశారు.విజయవాడ బెంగుళూరు మధ్య వందే భారత్ సర్వీస్ త్వరలో అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం హైదరాబాద్-విశాఖపట్నం మధ్య విజయవాడ మీదుగా రెండు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. త్వరలోనే విజయవాడ నుంచి బెంగుళూరుకు మరో సర్వీసును ప్రారంభించేందుకు రైల్వే శాఖ సిద్ధమైంది.విజయవాడ-బెంగళూరు మధ్య వందే భారత్ ఎక్స్ ప్రెస్ పట్టాలెక్కనుంది. విజయవాడ నుంచి బెంగుళూరు వైపు పరిమిత సంఖ్యలో రైళ్లు ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.విజయవాడ నుంచి ప్రస్తుతం యశ్వంతపూర్ రైలు మాత్రమే బెంగుళూరుకు ఉంది. దీంతో ప్రైవేట్ ట్రావెల్ బస్సులు ఫుల్ ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయి. ఈ మార్గంలో కొత్త రైళ్లను ప్రవేశపెట్టాలని చాలా కాలంగా డిమాండ్ ఉంది. కొత్త రైలును తిరుపతి మీదగా బెంగుళూరుకు నడుపుతారు.వందేభారత్ సిరీస్ రైళ్లు మొదలైన తర్వాత విజయవాడ- బెంగుళూరు మధ్య కొత్త రైలును ప్రారంభించాలని స్థానిక ప్రజల నుంచి డిమాండ్ వచ్చింది. తొలి దశలో సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య మొదటి రైలు ప్రారంభమైంది. ఆ తర్వాత విశాఖ నుంచి హైదరాబాద్‌కు మరో వందే భారత్ ప్రారంభించారు. రెండు రైళ్లు ఏకకాలంలో విశాఖపట్నం, సికింద్రాబాద్ నుంచి గమ్య స్థానాలకు బయల్దేరుతున్నాయి.ఇకపై బెంగుళూరుకు వందే భారత్ రైలును నడిపేందుకు రైల్వే అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. విజయవాడ నుంచి బెంగుళూరుకు ప్రస్తుతం ప్రయాణ సమయం 12 గంటలకు పైగా పడుతోంది. వందే భారత్ రైలు అందుబాటులోకి వస్తే తొమ్మిది గంటల్లోనే గమ్య స్థానాన్ని చేరుకోవచ్చు. దాదాపు మూడు గంటల ప్రయాణ సమయం ఆదా అవుతుంది.వందే భారత్ రైలుతో బెంగళూరు వెళ్లే వారితో పాటు తిరుపతి వెళ్లే భక్తులకు కూడా అనువుగా ఉంటుంది. మొత్తం 8 బోగీల్లో 7 ఏసీ చైర్ కార్ బోగీలు, ఒక ఎగ్జిక్యూటివ్ చైర్ కార్‌తో ఈ సర్వీస్ నడుపుతారు. వారంలో మంగళవారం మినహా ఆరు రోజులు నడిచేలా షెడ్యూల్ ఖరారు చేశారు.ట్రైన్ నంబర్ 20711 విజయవాడ- బెంగుళూరు వందే భారత్ విజయవాడలో ఉదయం 5.15 బయలుదేరి తెనాలి 5.39కు చేరుతుంది. ఒంగోలు 6.28, నెల్లూరు 7.43, తిరుపతి, 9.45, చిత్తూరు 10.27, కాట్పాడి 11.13, కృష్ణరాజపురం 13.38, ఎస్ఎంవీటీ బెంగళూరు మధ్యాహ్నం 14.15 గంటలకు చేరుతుంది.తిరుగు ప్రయాణంలో అదే రోజు ట్రైన్ నంబర్ 20712 బెంగళూరులో మధ్యాహ్నం 14.45 గంటలకు ప్రారంభం అవుతుంది. కృష్ణరాజపురం మధ్యాహ్నం 2.58,కాట్పాడి 5.23, చిత్తూరు సాయంత్రం 5.49, తిరుపతి 6.55, నెల్లూరుకు రాత్రి 8.18, ఒంగోలుకు రాత్రి 9.29, తెనాలి రాత్రి 10.42, విజయవాడ 11.45కు చేరుతుంది.

# రేషన్... పరేషాన్..




ఒంగోలు, మే 21 ఏపీలో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు మరో 10 రోజుల్లో ముగియనుంది. దరఖాస్తుదారులకు మ్యారేజ్ సర్టిఫికెట్ సమస్య వెంటాడుతోంది. కార్డుల్లో సభ్యుల జోడింపు లేదా తొలగింపు, మార్పుచేర్పులకు వివాహ ధ్రువపత్రాలు అప్లోడ్ అడుగుతోందని సిబ్బంది అంటున్నారుఆంధ్రప్రదేశ్ లో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు, రేషన్ కార్డుల్లో మార్పుచేర్పులకు అవకాశం కల్పించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే దరఖాస్తుల్లో కొత్త చిక్కులు వస్తున్నాయి. ఇప్పటి వరకూ వచ్చిన దరఖాస్తుల్లో 80 శాతం బియ్యం కార్డుల్లో పేర్ల తొలగిపు లేదా జోడింపు వంటి సమస్యలే ఎక్కువగా ఉన్నాయని తెలుస్తోంది.రైస్ కార్డుల్లో పేర్ల తొలగింపు లేదా జోడింపునకు పత్రాల చిక్కొచ్చిపడింది. స్వయంగా మంత్రి, ఉన్నతాధికారులు మ్యారేజ్ సర్టిఫికేట్ అవసరంలేదని చెబుతున్నా.. దరఖాస్తు సమయంలో మాత్రం అవి కావాల్సిందేనని సిబ్బంది అంటున్నారు. మరణించిన వారి పేర్లు మినహా ఇతరుల పేర్లు రైస్ కార్డుల నుంచి తొలగించే అవకాశం లేదని సిబ్బంది అంటున్నారు.ఈ నెల 7న ప్రారంభమైన ప్రక్రియలో ఇప్పటి వరకూ 3,48,399 దరఖాస్తులు అందాయి. వీటిలో 75 శాతం అప్లికేషన్లు కుటుంబ సభ్యులను కార్డుల్లో చేర్చుకునే ప్రక్రియలో వచ్చినవే. దీనికీ ఈకేవైసీ, సర్వర్ సమస్యలు వెంటాడుతున్నాయి.గ్రామాల్లో చాలా మందికి పెళ్లి ధ్రువీకరణ పత్రాలు ఉండవు. కొత్తగా పెళ్లైన వారు రైస్ కార్డులో కుటుంబసభ్యుడి పేరు చేర్చుకునేందుకు మ్యారేజ్ సర్టిఫికేట్ కావాలని సచివాలయ సిబ్బంది చెబుతున్నారు. దీంతో వీరంతా ఇప్పుడు కొత్తగా పెళ్లికార్డులు ప్రింట్ చేయించుకుంటున్నారు.సాధారణంగా పెళ్లైన 60 రోజుల్లోగా గ్రామ, వార్డు సచివాలయంలో పెళ్లి సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఆ గడువు దాటిపోతే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం చుట్టూ తిరగాలి. ఇప్పుడు పెళ్లి సర్టిఫికేట్ లింక్ పెట్టడంతో...సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు పరుగులు పెడుతున్నారు. సర్టిఫికేట్ వచ్చేలాగా దరఖాస్తు గడువు ముగుస్తుందనే ఆందోళన దరఖాస్తుదారుల్లో మొదలైంది.వివాహ ధ్రువపత్రాలు అవసరం లేదని, మ్యారేజ్ రిజిస్ట్రేషన్ నంబరు, ఫొటో ఇస్తే దరఖాస్తు అప్లోడ్ అవుతుందని అధికారులు చెబుతున్నారు. అయితే మ్యారేజీ సర్టిఫికేట్ అప్లోడ్ చేస్తేనే ప్రాసెస్ ముందుకు వెళ్తుందని సచివాలయ సిబ్బంది అంటున్నారు. హౌస్ హోల్డ్ మ్యాపింగ్ చేయకపోవడంతో ఈ సమస్య వస్తుందని చెబుతున్నారు.హౌస్ హోల్డ్ డేటా ఎనేబుల్ చేయకపోవడంతో సమస్యలు వస్తు?న్నాయని సచివాలయ సిబ్బంది అంటున్నారు. ఒకే తెల్ల రేషన్ కార్డుపై...రెండు రైస్ కార్డులు ఉంటున్నాయి. కుటుంబ సభ్యులంతా ఒకే మ్యాపింగ్ కింద ఉంటున్నారు. కుటుంబ విభజన అవకాశం లేకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తోంది.హౌస్ హోల్డ్ డేటా విభజనకు కూడా ఎనేబుల్ చేయాలని కోరుతున్నా...అధికారులు పట్టించుకోవడం లేదని దరఖాస్తుదారులు అంటున్నారు.బియ్యం కార్డుల దరఖాస్తుదారులను సర్వర్ ముప్పుతిప్పలు పెడుతోంది. ఉదయం వచ్చిన వారిని సాయంత్రం వరకూ సచివాలయాల్లో కూర్చోబెడుతోంది. సర్వర్లు సరిగ్గా పనిచేయడంలేదని, పనిచేసిన కాసేపు ఏదో సమస్యలు వస్తున్నాయంటున్నారు.మొబైల్ ద్వారా ఈకేవైసీ చేయాలన్నా, సర్వర్ సమస్యలు వస్తున్నాయని అంటున్నారు. మరో 10 రోజుల్లో రేషన్ కార్డుల దరఖాస్తులు ముగుస్తాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

# సంఘ సంస్కర్త,దళిత ఆత్మగౌరవ పతాక భాగ్యరెడ్డి వర్మ

**-నేడు ఆయన జయంతి**

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

దళితులు పంచములు కాదు.. ఆది హిందువులు అంటూనే జోగిని, దేవదాసి వంటి దురాచారాలను రూపుమాపేందుకు ఉద్యమించారు. మన్యం సంఘాన్ని స్థాపించి దళితుల్లో చైతన్యం తెచ్చారు. జగన్ మిత్ర మండలి పేరిట దళిత బాలబాలికలకు విద్య నేర్పించారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డారు. పలు సేవా కార్యక్రమాలతో దళిత జనోద్ధారకుడిగా, సంఘ సంస్కర్తగా, వైతాళికుడిగా నిలిచారు.. భాగ్యరెడ్డి వర్మ. మాదరి భాగయ్యగా జన్మించి సమాజ సేవా కార్యక్రమాలతో భాగ్యరెడ్డి వర్మగా ప్రసిద్ధి చెందిన ఆయన జయంతి ఈ రోజు... నిజాం పాలిత హైదరాబాద్ రాజ్యంలో అనగారిన వర్గాల గొంతుక భాగ్యరెడ్డి వర్మ 1888 సంవత్సరం మే 22 నాడు మాదిరి వెంకయ్య, రంగమాంబ దంపతులకు జన్మించారాయన, తొలిపేరు భాగయ్య అయితే వారి కుల గురువు భాగ్యరెడ్డి అనే పేరు పెట్టారు. (రెడ్డి అంటే పాలకుడు అనే అర్థం కూడా ఉంది) చిన్నప్పటి నుండి సామాజిక స్పృహను అలవరచుకున్న భాగ్యరెడ్డిపై ఆర్యసమాజం, బ్రహ్మసమాజం, బౌద్ధం ప్రభావం కూడా ఉంది. అంటరానితనం, దేవదాసీ వ్యవస్థ, మద్యపానం తదితర రుగ్మతలపై పోరాటాలు చేయడమే కాదు, స్వయంగా దళితులకు విద్య, ఉపాధి, సామాజిక హోదాల కోసం తన వంతు కృషి చేశారు. ఆయన సామాజిక సేవా కార్యక్రమాను చూసి ఆర్యసమాజం వర్మ అనే బిరుదును ఇచ్చింది.. అలా బాగ్యరెడ్డి వర్మ పేరు వచ్చింది.అంబేద్కర్ కన్నా ముందే దేశ వ్యాప్తంగా దళితులకు అనాదిగా జరుగుతున్న అన్యాయాలపై గొంతెత్తిన మహానాయకుడు భాగ్యరెడ్డి వర్మ. తదనంతర కాలంలో బాబా సాహెబ్ తో కలసి ఉద్యమాల్లో పాల్గొన్నారు. ' మేము పంచములం కాదు.. ఈ దేశ మూల వాసులం, ఆది హిందువులం.' అని సగర్వంగా చాటారు. అనగారిన కులాలను ఆది హిందువులు అని పిలవాలని పిలుపునిచ్చారు. భాగ్యరెడ్డి వర్మ సూచన మేరకు హైదరాబాద్, మద్రాసు ప్రభుత్వాలు వారిని ఆది హిందువులుగా గుర్తించాయి. ప్రారంభంలో జగన్ మిత్ర మండలి, ఆ తర్వాత కాలంలోఆది హిందూ మహా సభ పేరిట తన సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 1910లో చాదర్ఘాట్ దగ్గర ఆది హిందూ పాఠశాల ప్రారంభించారు.

# స్పోర్ట్స్ న్యూస్

## హర్భజన్ సింగ్ మామూలోడు కాదు.. ప్లే ఆఫ్స్ మ్యాచ్‌లు తరలించుకుపోయాడు!



ఐపీఎల్ 2025 ప్లే ఆఫ్స్, ఫైనల్ మ్యాచ్‌ల వేదికలను భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ప్రకటించింది. న్యూ చండీగఢ్‌లోని ముల్లన్‌పూర్ వేదికగా జరిగిన క్వాలిఫయర్-1, ఎలిమినేటర్ మ్యాచ్‌లు జరుగుతాయని పేర్కొంది. వాస్తవానికి ముందస్తు షెడ్యూల్ ప్రకారం హైదరాబాద్, కోల్‌కతా వేదికగా ప్లే ఆఫ్స్, ఫైనల్ మ్యాచ్‌లు జరగాల్సింది. కానీ భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్ 2025 సీజన్ వారం పాటు వాయిదా పడటంతో రివైజ్డ్ షెడ్యూల్‌ను ప్రకటించాల్సి వచ్చింది. అయితే హైదరాబాద్, కోల్‌కతా వేదికగా వర్ష ప్రభావం ఉండటంతో ప్లే ఆఫ్స్, ఫైనల్ మ్యాచ్‌లను ముల్లాన్‌పూర్, అహ్మదాబాద్‌లకు బీసీసీఐ తరలించింది.అయితే ప్లే ఆఫ్స్ మ్యాచ్‌లు ముల్లాన్‌పూర్‌కు కేటాయించడం వెనుక మాజీ క్రికెటర్, ఆ రాష్ట్ర ప్లేయర్ హర్భజన్ సింగ్ కీలక పాత్ర పోషించినట్లు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ముల్లాన్‌పూర్ వేదికగా ఒక్క ఐపీఎల్ మ్యాచ్ జరగలేదు. అయినా ఆ వేదికను బీసీసీఐ ప్లే ఆఫ్స్ మ్యాచ్‌లకు కేటాయించడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. హర్భజన్ సింగ్ ప్రస్తుతం పంజాబ్ క్రికెట్ అసోసియేషన్ సలహాదారుడిగా ఉన్నాడు. అంతేకాకుండా ఐపీఎల్ మ్యాచ్‌ల వేదికలను ఖరారు చేసే అధ్యయన కమిటీలో మెంబర్‌గా ఉన్నాడు.ఈ క్రమంలోనే ముల్లాన్‌పూర్ మైదానం గురించి స్టడీ చేసిన హర్భజన్ సింగ్.. ఆ నివేదికను బీసీసీఐకి అందజేశాడు. దాంతోనే బీసీసీఐ.. ఐపీఎల్ ప్లే ఆఫ్స్ మ్యాచ్‌లను ముల్లాన్‌పూర్‌కు కేటాయించింది. దాంతో అక్కడి అభిమానులు హర్భజన్ సింగ్‌పై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. చాలా రోజులుగా పంజాబ్, చండీగఢ్‌లో అంతర్జాతీయ మ్యాచ్‌లు జరగడం లేదు. ఈ విషయాన్ని హర్భజ్ సింగ్ అప్పుడప్పుడు ప్రస్తావిస్తూ తన నిరసనను తెలియజేసేవాడు. మరోవైపు గంగూలీ.. కోల్‌కతా నుంచి ఫైనల్‌ను తరలించకుండా అన్ని రకాల ప్రయత్నాలు చేశాడు. కానీ అతని విన్నపాన్ని బీసీసీఐ పట్టించుకోలేదు.

## ఆర్సీబీ అభిమానులకు బిగ్ షాక్!

ఐపీఎల్-18 సీజన్‌లో ఎవరూ ఊహించని విధంగా అనేక నాటకీయ మార్పులు జరిగాయి. భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య యుద్ధ ఉద్రిక్తతల కారణంగా మ్యాచ్‌లు సగంలోనే ఆగిపోయాయి. ఐపీఎల్ 2025 సీజన్ ఇటీవల వారం రోజుల పాటు వాయిదా పడిన సంగతి తెలిసిందే. అయితే మళ్లీ ప్రారంభించి షెడ్యూల్‌ను తయారు చేశారు. అయితే తాజాగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు షాక్ తగిలింది. సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య బెంగళూరులో జరగాల్సిన మ్యాచ్‌ను లక్నోకు మార్చారు. ఆర్సీబీ పాల్గొనే రెండు మ్యాచ్‌లు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరుగుతాయని ప్రకటించారు. కానీ గత శనివారం ఆర్సీబీ, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ భారీ వర్షం కారణంగా టాస్ వేయకుండానే రద్దయింది.రుస్తున్న భారీ వర్షాల కారణంగా నగరంలోని వివిధ ప్రాంతాలు వరదలకు గురయ్యాయి. వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఆర్సీబీ మే 23న సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను వారి సొంత మైదానంలో ఎదుర్కోవాల్సి ఉంది. కానీ వర్షం కొనసాగే అవకాశం ఉన్నందున బీసీసీఐ ఇప్పుడు మ్యాచ్‌ను లక్నోకు మార్చింది. దీంతో బెంగళూరులో ఇకపై మ్యాచ్‌లు ఉండవు. మిగిలిన మ్యాచ్‌లను ఆర్సీబీ సొంత మైదానంలో ఆడాలని భావించారు. కానీ ఇప్పుడు వర్షం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.ఫలితంగా ఆర్సీబీ, 23, 23 తేదీలలో లక్నోలోని ఎగ్మోర్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లతో తలపడనుంది. ఈ కారణంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాళ్లు బెంగళూరుకు రావడానికి బదులుగా లక్నోలోనే ఉంటారని బీసీసీఐ ప్రకటించింది. అదే విధం ఐపీఎల్ సిరీస్ ప్లేఆఫ్ రౌండ్‌ను చండీగఢ్, అహ్మదాబాద్‌లలో నిర్వహించాలని నిర్ణయించారు. క్వాలిఫయర్ 1 మే 29న, ఎలిమినేటర్ మే 30న, క్వాలిఫయర్ 2 జూన్ 1న, ఫైనల్ జూన్ 3న అహ్మదాబాద్‌లో జరగనున్నాయి. ఫైనల్ మ్యాచ్ హైదరాబాద్ లేదా కోల్‌కతాలో జరగాల్సి ఉంది. కానీ ఇప్పుడు వేదికలు మార్చబడ్డాయి. ఇప్పటికే మూడు జట్లు గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ ప్లేఆఫ్స్‌కు చేరుకున్నాయి. ప్లేఆఫ్స్‌కు చేరుకునేందుకు నాలుగో జట్టుగా ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు నేడు తలపడనున్నాయి.



## ప్లేఆఫ్స్‌కు ముందు నియమం మార్పు.. కేకేఆర్ ఆగ్రహం!

ఐపీఎల్ 2025 ఇప్పుడు చివరి దశకు చేరుకుంది. మూడు జట్లు ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించగా.. ఒక స్థానం ఇంకా ఖాళీగా ఉంది. దీని కోసం ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య పోటీ జరుగుతోంది. ప్లేఆఫ్స్‌కు ముందు బీసీసీఐ ఒక నియమాన్ని మార్చింది. ఇది కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు నచ్చలేదు.నిజానికి మే 20న ప్లేఆఫ్స్ వేదికను ప్రకటించడంతో పాటు బీసీసీఐ ఒక నియమాన్ని కూడా మార్చింది. వర్షం తర్వాత మ్యాచ్‌లను పూర్తి చేయడానికి బీసీసీఐ ఇప్పుడు 60 నిమిషాల సమయాన్ని పొడిగించింది. గతంలో ఈ సమయం ఒక గంట ఉండేది. అంటే వర్షం పడితే మ్యాచ్ పూర్తి చేయడానికి 120 నిమిషాలు అదనపు సమయం ఇవ్వబడుతుంది. ఎందుకంటే వర్షం కారణంగా ఐపీఎల్‌లో చాలా మ్యాచ్‌లు రద్దయ్యాయి.భారత్, పాకిస్థాన్ ఉద్రిక్తతల కారణంగా వాయిదా పడిన ఐపీఎల్ 2025 మే 17న తిరిగి ప్రారంభమైంది. ఆ రోజున చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ, కేకేఆర్ మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. వర్షం కారణంగా రద్దు చేయబడింది. ఆర్సీబీ ఒక పాయింట్‌తో ప్లేఆఫ్‌కు అర్హత సాధించగా.. కేకేఆర్ ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమించింది. అయితే కోల్‌కతా నైట్ రైడర్స్ బీసీసీఐ నిర్ణయంతో సంతోషంగా లేదు. దీనిపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఫ్రాంచైజీ ఐపీఎల్ సీఈవోకు లేఖ రాసింది."ఈ సీజన్ మధ్యలో నిబంధనలలో మార్పులు తప్పనిసరి అయినప్పటికీ, ఈ మార్పులను అమలు చేసే విధానంలో ఎక్కువ అస్థిరత్వం ఉంటుందని ఆశించవచ్చు."అని కోల్‌కతా నైట్ రైడర్స్ సీఈవో వెంకీ మైసూర్ ఐపీఎల్ సీఓఓ హేమాంగ్ అమీన్‌కు పంపిన ఈ-మెయిల్‌లో తెలిపారు. మే 17న బెంగళూరులో జరగాల్సిన కేకేఆర్ వర్సెస్ ఆర్సీబీ తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. ఆ సమయంలో వర్షం తర్వాత ఒక గంట మాత్రమే సమయం ఉంది. ఆ వర్షం కారణంగా కేకేఆర్ ప్లేఆఫ్ అవకాశాలు కూడా ముగిశాయి. ఈ క్రమంలో ఇటువంటి నిర్ణయాలు, వాటిని అమలు చేయడంలో అస్థిరత ఈ స్థాయి టోర్నమెంట్‌కు తగినవి కావని ఈ-మెయిల్‌లో వెల్లడించారు.




## ధోనీ కాళ్లు మొక్కిన వైభవ్ సూర్యవంశీ..



ఢిల్లీ: రాజస్థాన్ రాయల్స్ ప్లేయర్ వైభవ్ సూర్యవంశీప్రస్తుతం ఓ సెన్షేషన్. 14 ఏళ్ల ఆ యువ క్రికెటర్ తన ఆటతీరులో అందర్నీ స్టన్ చేశాడు. భారీ షాట్లతో అలరిస్తున్న ఆ కుర్రాడు.. చెన్నైతో మంగళవారం జరిగిన మ్యాచ్‌లోనూ దుమ్మురేపాడు. కేవలం 33 బంతుల్లోనే 57 రన్స్ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయితే మ్యాచ్ ముగిశాక.. క్రికెటర్లు గ్రీటింగ్స్ చెప్పుకుంటున్న సమయంలో.. టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ కాళ్లు మొక్కాడు వైభవ్. సీనియర్ల పట్ల ఉన్న తన గౌరవాన్ని చాటుకున్నాడు ఆ కుర్రాడు. వరుసగా ఆటగాళ్లు షేక్ హ్యాండ్ ఇచ్చుకుంటున్న సమయంలో.. ఒక చేయితో షేక్ హ్యాండ్ ఇస్తూనే.. మరో చేయితో ధోనీ పాదాన్ని తాకే ప్రయత్నం చేశాడు వైభవ్. ఆ సమయంలో లైట్ స్మైల్ ఇస్తూ వైభవ్‌ను మెచ్చుకున్నాడు ధోనీ. ఈ ఘటన కెమెరాకు చిక్కింది. ప్రస్తుతం ఆ వీడియో వైరల్ అవుతున్నది.గతంలో కూడా రాజస్థాన్ రాయల్స్‌కు చెందిన యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ ఇదే తరహాలో ధోనీ కాళ్లు మొక్కాడు. ఇప్పుడు వైభవ్ కూడా ఆ సీనియర్ క్రికెటర్ ఆశీస్సులు పొందే ప్రయత్నం చేశాడు. వాస్తవానికి ధోనీ స్వంత పట్టణమైన రాంచీకి సమీపంలోనే బీహార్‌లోని సమస్తిపుర్ ఉన్నది. రెండు రాష్ట్రాలుగా విడిపోవడానికి ముందు ఆ రెండు పట్టణాలు బీహార్‌లోనే ఉండేవి.ఐపీఎల్‌లో తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌ను రాజస్థాన్ రాయల్స్ ఘనంగా ముగించింది. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. చెన్నై నిర్దేశించిన 188 పరుగుల లక్ష్యాన్ని రాయల్స్ 17.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. వైభవ్ సూర్యవంశీ (33 బంతుల్లో 57, 4ఫోర్లు, 4సిక్సలు), శాంసన్ (41), జైస్వాల్ (36) దంచేశారు. మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై.. ఆయుష్ మాత్రె (43), డెవాల్డ్ బ్రెవిస్ (42), శివమ్ దూబె (39) రాణించడంతో 20 ఓవర్లలో 187/8 స్కోరు చేసింది. రాజస్థాన్ బౌలర్లలో ఆకాశ్ మధ్వాల్ (3/29), యుధ్వీర్ సింగ్ (3/47) రాణించారు.

## ఎంఐ - ఢిల్లీ మ్యాచ్‌కి వర్షగండం.. మ్యాచ్ రద్దైతే ఎవరికి లాభం



ముంబై: ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్‌లో బుధవారం ఉత్కంఠభరితమైన మ్యాచ్ జరుగనుంది. ముంబై ఇండియన్స్ (ఓఎ) జట్టుతో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు చావో రేవో తేల్చుకోనుంది. ఈ మ్యాచ్ ఇరు జట్లకు ఎంతో కీలకమైంది. ఈ మ్యాచ్‌లో ముంబై విజయం సాధిస్తే.. నేరుగా ప్లేఆఫ్స్‌కి వెళ్తుంది. ఢిల్లీ (ఆఅ) ఎలిమినేట్ అవుతుంది. కాబట్టి ఈ మ్యాచ్‌లో ఢిల్లీ తప్పనిసరిగా గెలిచి తీరాలని పట్టుదలతో ఉంది.అయితే ఈ మ్యాచ్‌కు వర్ష గండం ఉందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఆక్యూమిటర్ ప్రకారం వచ్చే నాలుగు రోజుల్లో ముంబైలో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ కారణంగా అక్కడ ఎల్లో అలర్ట్ కూడా జారీ చశారు. వాన పడేందుకు 80 శాతం అవకాశాలు ఉంది. ఒకవేళ మ్యాచ్ రద్దైతే.. ఢిల్లీ తీవ్ర నష్టం ఎదురుకోక తప్పదు. మ్యాచ్ క్యాన్సిల్ అయితే ఇరు జట్లకు చెరో పాయింట్ వస్తుంది.ఇప్పటికే ఏడు మ్యాచుల్లో విజయం సాధించి 14 పాయింట్లతో ఉన్న ముంబై (ఓఎ) జట్టుకు మరో పాయింట్ చేరుతుంది. మరోవైపు ఆరు మ్యాచులు గెలిన ఢిల్లీ 13 పాయింట్లకు చేరుతుంది. ఆ క్రమంలో ఇరు జట్లకు లీగ్ దశలో ఒక్కో మ్యాచ్ ఆడాల్సి ఉంటుంది. ఆ రెండు మ్యాచులు పంజాబ్ కింగ్స్‌తోనే తలపడాలి. దీంతో ఢిల్లీ (ఆఅ) కచ్చితంగా పంజాబ్‌పై గెలిచి తీరాల్సి వస్తుంది. అంతేకాక.. ముంబై పంజాబ్ చేతిలో ఓడితేనే.. ఢిల్లీ ప్లే ఆఫ్స్‌కి చేరుతుంది. దీంతో ఢిల్లీ భవిష్యత్తు ఒకవైపు వరుణుడి చేతిలో మరోవైపు పంజాబ్ చేతిలో ఉంది.

## నేనే ధోనీ అయితే ఇప్పటికే రిటైర్మెంట్ ప్రకటించేవాడిని: సంజయ్ బంగర్

తానే మహేంద్ర సింగ్ ధోనీ అయితే ఇప్పటికే రిటైర్మెంట్ ప్రకటించేవాడినని టీమిండియా మాజీ క్రికెటర్ సంజయ్ బంగర్ అన్నాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో ధోనీ 17 బంతుల్లో ఓ సిక్స్‌తో 16 పరుగులు చేశాడు. అతని స్లో బ్యాటింగ్ సీఎస్కే విజయవకాశాలను దెబ్బతీసింది. ఈ క్రమంలోనే ధోనీపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఐపీఎల్ నుంచి ధోనీ తప్పుకోవాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.ధోనీ మాత్రం తన రిటైర్మెంట్‌పై ఎలాంటి నిర్ణయం వెల్లడించలేదు. గత ఐదేళ్లుగా అతని రిటైర్మెంట్‌పై ప్రచారం జరుగుతుంది. ధోనీ మాత్రం ప్రతీ సీజన్ ఆడుతూనే ఉన్నాడు. అయితే ఈ సీజన్‌లో అతను దారుణంగా విఫలమయ్యాడు. ఈ క్రమంలోనే సంజయ్ బంగర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. తానే ధోనీ స్థానంలో ఉంటే ఇప్పటికే ఆట నుంచి తప్పుకునేవాడినని తెలిపాడు. ధోనీ ఉన్నా.. లేకున్నా చెన్నై ఫ్రాంచైజీ అభివృద్ధి చెందుతుందని తెలిపాడు.'రిటైర్మెంట్ అనేది ధోనీ నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుంది. నేనే ధోనీ అయితే మాత్రం క్రికెట్ ఆడింది ఇక చాలని భావిస్తా. ఫ్రాంచైజీ ప్రయోజనాలు కూడా నెరవేర్చాను కాబట్టి సంతోషంగా ఆటకు వీడ్కోలు పలికేవాడిని. జట్టులో మార్పు అనేది ఎప్పుడూ జరుగుతూనే ఉంటుంది. కాబట్టి రిటైర్మెంట్ తీసుకోవడానికి అనువైన సమయం అంటూ ఏదీ ఉండదు. తాను నిష్క్రమించినా అభివృద్ధి దానంతట అదే జరుగుతుందనేది ధోనీ గ్రహించాలి.'అని సంజయ్ బంగర్ చెప్పుకొచ్చాడు.ఐపీఎల్ 2025 సీజన్‌లో ధోనీ 13 మ్యాచ్‌ల్లో 135.17 స్ట్రైక్‌రేట్‌తో కేవలం 196 పరుగులు మాత్రమే చేశాడు. లోయరార్డర్‌లో బరిలోకి దిగిన ధోనీ.. కొన్ని మ్యాచ్‌ల్లో పర్వాలేదనిపించినా.. మరికొన్ని మ్యాచ్‌ల్లో సరైన ఫినిషర్ పాత్ర పోషించలేదు. మే 25న గుజరాత్ టైటాన్స్‌తో చెన్నై సూపర్ కింగ్స్ చివరి మ్యాచ్ ఆడనుంది.



# ఈ 3 వంటింటి పదార్థాలు వర్షాకాలంలో వ్యాధులను దూరం చేస్తాయి. రోగనిరోధకతను పెంచుతాయి




వర్షం ఆహ్లాదరమైన వాతవరణం మరియు మనస్సుకు ఆనందాన్ని ఇస్తుంది. అయితే ఆహ్లాదంతో పాటు వ్యాధులను కూడా త్వరగా ప్రబలిస్తుంది. ప్రస్తుతం, తెలుగు రాష్ట్రాల్లోనే కాదు అనేక ప్రాంతాల్లో వర్షాలు బలంగా కనిపిస్తున్నాయి మరియు తెలంగాణాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈరోజు కూడా రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. వర్షాకాలంలో చలి మరియు వర్షం అనేక ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. పిల్లలు మరియు వృద్ధులు ముఖ్యంగా ఈ అంటు వ్యాధులకు గురవుతారు. వర్షాకాలంలో జలుబు దగ్గు, ఫ్లూ, టైఫాయిడ్ లాంటివి ఎక్కువగా వచ్చే వ్యాధులు. కోటీశ్వరులకు వల వెయ్యడం ఎలా ? అమ్మాయిలకు కోచింగ్ ఇస్తున్న మహిళ అటువంటి పరిస్థితిలో మనల్ని మనం ఆరోగ్యంగా మరియు ఫిట్‌గా ఉంచుకోవడానికి మన శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచుకోవడం చాలా ముఖ్యం. అందుకోసం ఆహారంలో సరైన మార్పులు చేసుకోవడం ద్వారా మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేసుకోవచ్చు. దీని కోసం మీరు ఆయుర్వేద పదార్థాల సహాయం తీసుకోవచ్చు. రాగి వెజిటేబుల్ పాన్‌కేక్ / ఊతప్పం చలికాలంలో నోటికి కమ్మటి రుచిట్..! ఈ రోజు నుండి 35 రోజుల పాటు సవాళ్ళను ఎదుర్కోబోతున్న 6 రాశుల వారు, చాలా జాగ్రత్తగా ఉండాలి! పరిహారాలు ఈ పదార్థాల సహాయంతో, మీరు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయవచ్చు మరియు జ్వరం మరియు జలుబు, దగ్గు, ఫ్లూ, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి అంటు వ్యాధుల నుండి దూరంగా ఉండవచ్చు. కాబట్టి కొన్ని రోగనిరోధక శక్తిని పెంచే ఆయుర్వేద పదార్థాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. తులసి తులసి మన ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా పరిగణించబడుతుంది. తులసిని ఆయుర్వేదంలో "ది క్వీన్ ఆఫ్ హెర్బ్స్", "మదర్ మెడిసిన్ ఆఫ్ నేచర్" అని కూడా పిలుస్తారు.

తులసి ఆధ్యాత్మిక ప్రాముఖ్యతతో పాటు. దాని ఔషధ గుణాలకు కూడా ప్రసిద్ధి చెందింది. తులసిని ప్రతిరోజూ తీసుకోవడం వల్ల వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా వర్షాకాలంలో దగ్గు, ఉబ్బసం, అతిసారం, జ్వరం, విరేచనాలు, కీళ్లనొప్పులు, కంటి వ్యాధులు నివారించడంలో తులసి అద్భుతమైన ప్రయోజనాలను కలిగి ఉంది. నేటి రాశిఫలాలు: ఈ రోజు ఓ రాశి వారికి గ్రహాల స్థానం శుభప్రదంగా ఉంటుంది, కోర్కెలు నెరవేరుతాయి అల్లం వర్షాకాలంలో వ్యాధులను ఎదుర్కోవడానికి న్యాచురల్ రెమెడీ ఇది. అల్లంలో రోగనిరోధక శక్తిని పెంచే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. అల్లంలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీ ఆక్సిడేటివ్ లక్షణాలు ఉంటాయి. అల్లం గొంతు నొప్పి నుండి త్వరగా ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. సాధారణ జలుబు మరియు ఫ్లూకి కారణమయ్యే రైనోవైరస్‌ను కూడా నిరోధిస్తుంది. 2025 వరకు కన్యారాశి వారి జీవితంలో జరిగేవి ఇవే..! ముందుగానే తెలుసుకోండి..! అల్లం-తులసి కషాయం చేయడానికి, ముందుగా తులసి ఆకులు మరియు తురిమిన అల్లంను నీటిలో 5-7 నిమిషాలు ఉడకబెట్టండి. ఆ తరువాత, తేనె మరియు నిమ్మరసంతో మిశ్రమాన్ని వడగట్టి, ఈ నీటిని గోరువెచ్చగా తాగాలి. ఈకషాయం తాగడం వల్ల వివిధ రకాల ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని రక్షిస్తుంది మరియు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. దాల్చినచెక్క దాల్చినచెక్క-లవంగాలను ముఖ్యంగా ఆహార తయారీలో గరం మసాలాగా ఉపయోగిస్తారు. కానీ ఈ దాల్చినచెక్క-లవంగంలో ఆహారానికి రుచిని జోడించడమే కాకుండా, చాలా ఔషధ గుణాలు ఉన్నాయి. దాల్చిన చెక్కలో పాలీఫినాల్స్ మరియు ప్రోయాంతోసైనిడిన్స్ మరియు యాంటీఆక్సిడెంట్ పుష్కలంగా ఉన్నాయి. ఇంకా సిన్నమైల్ అసిటేట్, సిన్నమైల్ ఆల్కహాల్ వంటి ముఖ్యమైన నూనెలు కూడా ఉన్నాయి. ఇవి యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్ లక్షణాలతో రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. కాబట్టి, లవంగం-దాల్చిన చెక్క డికాషన్ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఈ కషాయం చేయడానికి, ముందుగా ఒక పాన్‌లో ఒక దాల్చిన చెక్క మరియు నాలుగు-ఐదు లవంగాలను తీసుకోండి. ఈ రెండు పదార్థాలను నీటిలో 10 నిమిషాలు ఉడకబెట్టండి. తరువాత, ఈ మిశ్రమాన్ని నీటిలో ఫిల్టర్ చేయండి. ఇప్పుడు 1 టీస్పూన్ తేనె మరియు నిమ్మరసం కలపండి మరియు ఈ సారం త్రాగాలి. ఈ డికాషన్ తాగడం వల్ల జ్వరం-జలుబు, దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. అంతేకాదు మన శరీరంలో రోగనిరోధక శక్తి కూడా బలపడుతుంది.

# నోరు శుభ్రంగా లేకపోయినా హార్ట్ అటాక్ వస్తుంది..జాగ్రత్త!

ఆరోగ్య పరంగా ఈ మధ్య కాలంలో ఎక్కువ వినిపిస్తున్ ఆరోగ్య సమస్య హార్ట్ అటాక్. ఎక్కడ చూసిన హార్ట్ అటాక్ మరణాలు. గతంలో వృద్ధులు మరియు గుండె జబ్బులఉన్న వారికి మాత్రమే హార్ట్ అటాక్ వచ్చేంది. దానికి కూడా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ప్రాణాలతో బ్రతికేవారు. కానీ ప్రస్తుతం కాలంలో హార్ట్ అటాక్ అంటనే చావు. సైలెంట్ లక్షణాలతో హార్ట్ అటాక్ తో చనిపోయే వారికి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ఏటా మిలియన్ల కొద్ది గుండెపోటుతో చనిపోతున్నారు. గుండెపోటు మరణాలలో రుమాటిక్ హార్ట్ డిసీజ్ , కరోనరీ హార్ట్ డిసీజ్ ద్వారా చనిపోతున్నారు. మయోకార్డియల్ ఇన్ఫార్షన్ అని పిలవబడే గుండెపోటు సమయంలో గుండ కండరాలకు తగినంత రక్తం ప్రసరించని కారణంగా గుండె పోటు వస్తుంది. గుండెపోటు యొక్క లక్షణాలను సకాలంలో గుర్తించడం మరియు తగిన చర్యలు తీసుకోవడం ద్వారా, మీరు ఈ తీవ్రమైన సమస్య కారణంగా మీ జీవితాన్ని కోల్పోకుండా నివారించవచ్చు. మీకు తెలుసా, హార్ట్ అటాక్ కు ముందు, ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి అనేక ఇతర లక్షణాలు కూడా దంతాలు మరియు చిగుళ్ళలో కనిపిస్తాయి. గుండెపోటు సమయంలో దంతాలు మరియు చిగుళ్ళలో కనిపించే లక్షణాల గురించి ఇక్కడ తెలుసుకుందాం. అప్త్రతిఇ-ఎవని ఊజీనిటతి హైదరాబాదీ స్పెషల్ చికెన్ హండీ..చూస్తుంటేనే నోరూరుతోంది కాదా..టేస్ట్ కూడా అంతే.. గుండెపోటుకు కారణాలు ఆహారం మరియు జీవనశైలి లోపాలు, ధూమపానం, మద్యపానం వంటి అనేక పరిస్థితులు గుండెపోటుకు కారకాలు. గుండెపోటు లక్షణాలు ముందుగా గుర్తించినట్లైతే సరైన సమయంలో వైద్యుల సలహాలు జాగ్రత్తలు తీసుకుంటే ఈ ప్రమాధకరమై సమస్యను నివారించవచ్చు. గుండె పోటు అంటే ఛాతీ నొప్పి భుజయం నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, మెడ, దవడ,చేతులు, పొత్తికడుపులో నొప్పి ఇలాంటి లక్షణాలే ఇప్పటి వరకు మనకు తెలిసినవి. కానీ మీకు తెలుసా గుండె పోటు లక్షణాలు నోట్లో కూడా కనబడుతాయి. దంతాలు చిగుళ్ళలో మురికి కారణంగా గుండె సిరలు బ్లాక్ అయ్యే ప్రమాదం ఉంది. దాంతో గుండె జబ్బులు వస్తాయి. చిగుళ్ళు మరియు దంతాలలో హార్ట్ అటాక్ లక్షణాలు దంత క్షయం మరియు చిగుళ్ళ సమస్యలకు హార్ట్ అటాక్ కు మధ్య సంబంధం ఉందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అందుకు కారణం నోటి అపరిశుభ్రత లేదా సరియైన శుభ్రత పాటించకపోవడం. దంతాలలో చిగుళ్లలో పేరుకుపోయిన మురికి నోటి అపరిశుభ్రత కారణంగా గట్ మైక్రోబయోమ్‌ను నాశనం చేస్తుంది. ఆంజినా పెక్టోరిస్ అంటే దంతాలలో తీవ్రమైన నొప్పి చిగుళ్ళ వాపు మరియు రక్తస్రావం దంతాల్లో సెన్సిటివిటి దంతాల నొప్పి తరుచూగా వస్తుండటం, మెడిసిన్ తీసుకున్న తగ్గకపోవడం ఆహారం



తినేటప్పుడు తీవ్రమైన పంటినొప్పి పంటి నొప్పితో చెమటలు పట్టడం పంటినొప్పి వల్ల చలి జ్వరం వణుకు అనంత్ రాధికా అంబానీల గిఫ్టులు తెలిస్తే షాక్ కావాల్సిందే.. నీతా అంబానీ రాధికకు ఇచ్చిన నెక్లెస్ ధర..!!! నోటి ఆరోగ్యం గుండెను ఎలా ప్రభావితం చేస్తుంది? గుండె జబ్బులు వాస్కులర్ నరాలు బ్లాక్ అవ్వడం వల్ల సమస్యలు వస్తాయి. గుండెకు సంబంధించిన ధమని నుండి రక్తాన్ని శరీరంలో ఇతర అవయవాలకు పంపిణీ చేసే ధమనులు నోటి నరాలకు రక్తప్రసరణ అడ్డుకోవడం వల్ల గుండెజబ్బులు పెరుగుతాయని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. నోటి ఆరోగ్యం ద్వారా హార్ట్ అటాక్ రాకుండా ఉండాలంటే ఈ విషయాలు గుర్తుంచుకోవాలి. నోట్లో దంతాలు చిగుళ్ళ సమస్య ఉంటే వెంటనే చికిత్స చేయించుకోవాలి. ఇది నోట్లో బ్యాక్టీరియాను తగ్గించి నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని హార్వర్డ్ నిపుణులు సలహా ఇస్తున్నారు. నోటి అనారోగ్య వల్ల స్ట్రోక్ గుండెజబ్బులు 5 రెట్లు పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. అలాగే గుండె జబ్బులు ఉన్న చాలా మందికి చిగుళ్ళు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగని చిగుళ్ల వ్యాధి ఉన్న వారందరికీ గుండె సమస్యలు ఉండవని హార్వర్డ్ నిపుణులు అంటున్నారు.

# రెండు మూడు నెలలు గ్యాస్ ను ఆదా చేయడానికి సులభమైన మార్గాలు..

ఇంట్లో వంట చేయడానికి ఎల్‌పీజీ సిలిండర్‌ను ఉపయోగిస్తాం. ఒకసారి మనం కొత్త సిలిండర్ అయిపోకముందే ఆర్డర్ చేస్తే ఆ సిలిండర్ అయిపోకముందే మనకు తెలిసిపోతుంది. కొంతమందికి నెల రోజుల పాటు ఎల్ పీజీ సిలిండర్ వస్తుంది, మరికొందరికి రెండు నెలలు కూడా సిలిండర్ వస్తుంది. సిలిండర్లు వాడే విధానాన్ని బట్టి కూడా రోజులు మారుతూ ఉంటాయి. ఇటీవల నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్న సంగతి తెలిసిందే. సేమియా ఊతప్పం.. చిటికెలో రెడీ.. ఇలా చేస్తే క్రిస్పీగా టేస్టీగా వస్తాయ్..! కూరగాయల నుంచి అన్నీ ఇప్పుడు ఖరీదైనవి. అలాగే ఎల్‌పీజీ సిలిండర్ ధర కూడా నెల మొదటి రోజున సవరించబడింది. కొన్నేళ్లతో పోలిస్తే ఈ ఎల్‌పీజీ సిలిండర్ వాడుతున్న వారి సంఖ్య కూడా పెరగడంతో పాటు ధర కూడా విపరీతంగా పెరిగింది. ఈ పరిహారం పాటిస్తే.. మీరు పట్టిందల్లా బంగారమే..! సమస్యలన్నీ తొలగిపోతాయ్..! కరెంట్ తో కామిడీ చేస్తే ఫలితం వేరుగా ఉంటుంది, షార్ట్ సర్క్యూట్ ఎలా అవుతుందో తెలుసా ? అయితే ఎక్కువ కాలం సిలిండర్‌ను ఉపయోగించడం కూడా తెలివైన పని. కొన్నిసార్లు గ్యాస్ త్వరగా అయిపోతుంది. కొన్నిసార్లు ఇది ఎక్కువ రోజులు ఉటుంది. అయితే ఈ ఎల్ పీజీ గ్యాస్ ఎక్కువ కాలం ఉండేలా అంటే ఏం చేయాలి? అనే చిట్కాలు తెలుసుకోండి. రెగ్యులేటర్ ఆఫ్ చేయడం చాలా మంది వంట చేసిన తర్వాత రెగ్యులేటర్‌ను ఆఫ్ చెయ్యరు. దానికి బదులుగా గ్యాస్ ఆన్ లోనే ఉంటుంది. గ్యాస్ స్టవ్‌లో మాత్రమే ఆఫ్ చేస్తారు. ఇలా చేయడం వల్ల గ్యాస్ లీకేజీ అవుతుంది. అంటే మీరు గ్యాస్ ఆఫ్ చేసినా చిన్నపాటి గ్యాస్ లీక్ అయ్యే అవకాశం ఉంటుంది. దీనివల్ల సిలిండర్ చాలా త్వరగా అయిపోతుంది. ప్రెషర్ కుక్కర్ ఉపయోగించండి వంట చేసేటప్పుడు ప్రెషర్ కుక్కర్ వాడటం మంచిది. వంట చేసే సమయం తగ్గుతుంది. చాలా వరకు సాధ్యమైనప్పుడల్లా ప్రెజర్ కుక్కర్‌ని ఉపయోగించండి. మళ్ళీ ఉడుకుతున్నప్పుడు, పాత్రను మూసివేసి ఉడికించాలి. ఇది చాలా త్వరగా ఉడికించగలదు. మీకు గ్యాస్ కూడా ఆదా అవుతుంది. బర్నర్‌ని మారుస్తూ ఉండండి మీరు సంవత్సరాలుగా అదే బర్నర్‌ని ఉపయోగిస్తుంటే, దాన్ని మార్చడానికి ఇదే మంచి సమయం. పాత బర్నర్లలో గ్యాస్ లీకేజీ ఎక్కువగా ఉంటుంది. అందులో చెత్త చేరి గ్యాస్ లీకేజీకి దారితీస్తుంది. అది తుప్పు పట్టినట్లయితే, బర్నర్‌ను మార్చడం వలన గ్యాస్ లీక్ కాకుండా గ్యాస్ సిలిండర్ ఎక్కువ రోజులు వచ్చే అవకాశం ఉంది. రిఫ్రిజిరేటెడ్ ఆహారన్ని మళ్లీ వేడి చేస్తున్నారా ఫ్రిజ్‌లో ఉంచిన వస్తువులను ఒక్కసారిగా బయటకు తీసి స్టవ్‌పై పెట్టకండి. ఫ్రిజ్‌లో ఉంచిన పదార్థాలను బయటకు తీసి కొంతసేపు ఉంచి స్టవ్‌పై పెట్టి వేడి చేయాలి. ఎందుకంటే ఫ్రిజ్ లోంచి తీసిన వస్తువు వేడెక్కడానికి చాలా సమయం పడుతుంది. కాబట్టి కాసేపు బయట ఉంచి ఆతర్వాత గ్యాస్‌పై పెట్టండి. తద్వారా త్వరగా వేడి అవుతుంది. గ్యాస్ వాడకం తక్కువ అయితే గ్యాస్ ఇంకా కొన్ని రోజులు వస్తుంది. బియ్యాన్ని నానబెట్టి అన్నం వండాలి మీరు మీ రోజువారీ వంటలో సాంబార్ చేయడానికి పప్పులను ఉపయోగిస్తారు. అలాగే రోజూ అన్నం చేస్తే బియ్యాన్ని ఉడికించే ముందు కనీసం 15 నిమిషాల పాటు నీళ్లలో నానబెట్టాలి. ఇలా చేస్తే అన్నం త్వరగా ఉడకుతుంది. నానబెట్టిన బియ్యం త్వరగా ఉడుకుతుంది. ఇలాంటి చిట్కాలతో గ్యాస్‌ను ఆదా చేయవచ్చు. ఇలా ఒక నెల పాటు కంటిన్యూగా చేస్తే గ్యాస్ ఆదా అవుతుందని మీరు కచ్చితంగా గమనించవచ్చు.


# వృద్ధాప్యం మిమ్మల్ని బాధించదు! శాస్త్రవేత్తలు మానవ కణాలలో ప్రత్యేక ప్రోటీన్‌ను కనుగొన్నారు,




పెరుగుతున్న వయస్సుతో, వృద్ధాప్యం ఇబ్బంది పెట్టడం ప్రారంభమవుతుంది. వయసు పెరిగే కొద్దీ అనేక రకాల వ్యాధులు కూడా శరీరాన్ని తమ నిలయంగా మార్చుకుంటున్నాయి. మన చుట్టుపక్కల వాతావరణం, ఆహారపు అలవాట్లు, దినచర్య మరియు ఒత్తిడి చాలావరకు చిన్న వయస్సులో వృద్ధాప్యానికి కారణమవుతాయి. అయినప్పటికీ, చాలా మంది వ్యక్తులు ఎల్లప్పుడూ ఫిట్‌గా మరియు యవ్వనంగా ఉండాలని కోరుకుంటారు. వృద్ధాప్యం పెరిగి రోగాలు చుట్టుముట్టాలని ఎవరూ కోరుకోరు. ఇప్పుడు శాస్త్రవేత్తలు మానవ కణాలలో ఒక ప్రత్యేక ప్రోటీన్ యొక్క యాంటీ ఏజింగ్ ఫంక్షన్‌ను కనుగొన్నారు. ఇప్పుడు వృద్ధాప్యం ఎవరినీ ఇబ్బంది పెట్టదని ఆశించవచ్చు. ప్రో ఇన్ఫ్లమేటరీ ప్రోటీన్ మానవ కణాలలో కనిపించే ఇంటర్ ల్యూకిన్ ఎఒ 11 అనే ప్రోటీన్ కారణం అవుతుతందని సింగరపూర్ లోని డ్యూక్ ఎన్ యూఎస్ విశ్వవిద్యాలయంలో శాస్త్రవేత్తలు గుర్తించారు. ఎఒ అనే ప్రోటీన్ మనిషి శరీరంలోని గుండె, కాలేయం , మూత్రపిండాలు, ఊపిరితిత్తుల జీవక్రియల మీద ప్రభావం చూపుతుందని కనుగొన్నారు. వయస్సు అయ్యిన వారిలా కనిపించడానికి ప్రధాన కారణం ప్రోటీన్ అనే కనుగొన్నారు. శరీరంలో అధిక ప్రోటీన్ పెరిగే కొద్ది పొట్ట కాలేయంలో కొవ్వు పేరుకుపోయి, బరువు పెరుగుతారు. ఇది వయస్సుతో పాటు జరగడం వల్ల శరీరం దృఢత్వాన్ని తగ్గిస్తుంది. దాంతో వయస్సైన వారిలా కనబడుతారు. సేమియా ఊతప్పం.. చిటికెలో రెడీ.. ఇలా చేస్తే క్రిస్పీగా టేస్టీగా వస్తాయ్..! జొన్న కిచిడీ.. జొన్న రొట్టె బోర్ అనుకున్నవాళ్లు ఇది చేసుకొని తింటే ఆహా..!! ఎలుకలపై ఎఒ-11 జరిపిన ప్రయోగంలో అవి వాటి జీవితకాలాన్ని 25వశాతం పెరిగినట్లు గుర్తించారు. ఇది ఆడ ఎలుకల్లో బలహీనత కారణంగా వ్యాధుల నుండి రక్షణ పొందినట్లు గుర్తించారు. అయితే అదే చికిత్స మగ ఎలుకల్లో 24. 9 శాతం పెరిగింది. యాంటీబాడీతో ఎఒ-11ని నిరోధించడం మధ్య వయస్కుడైన ఎలుకల జీవితకాలంపై అదే విధంగా సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. 75 వారాల వయస్సు గల పురుషులు - మానవులలో దాదాపు 55 సంవత్సరాలకు సమానం - 22.5 శాతం ఎక్కువ కాలం జీవించారు, అయితే స్త్రీలలో ఈ సంఖ్య 25 శాతానికి పెరిగింది. సింగపూర్‌లోని శాస్త్రవేత్తలు ఇంటర్‌లుకిన్-11 (ఎఒ11) అనే ప్రోటీన్‌ను నిరోధించడం వల్ల ఎలుకలలో వృద్ధాప్య ప్రభావాలను నిరోధించవచ్చని, వాటి జీవితకాలం పొడిగించవచ్చని కనుగొన్నారు. కణజాలం మరియు అవయవాల పనితీరును పొడిగించడమే ఈఅధ్యయన లక్ష్యం ఐఎల్ 11 ఎక్కువ కాలం ఆరోగ్యంగా ఉంచే జోక్యాలను రూపొందించగలమని ఎన్ యూఎస్ డీన్ ప్రొఫెసర్ సథామస్ కాఫ్ అన్నారు. ఇది మన జీవన నాణ్యతను మెరుగుపరుస్తుంది. శాస్త్రవేత్తలు రివర్స్ ఏజింగ్ కోసం ఐఎల్ 11 నిరోధక చికిత్స ద్వారా ఇది మానవులలో పెరుగుతున్న వయస్సు ప్రభావాలను తిప్పికొట్టడానికి పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ మిశ్రమం మానవులలో వృద్ధాప్య ప్రభావాలను తగ్గిస్తుంది. ఈ మిశ్రమం వృద్ధుడి చర్మం యువకుడిలా చేస్తుంది. ఇది చర్మాన్ని ప్రభావితం చేయడమే కాకుండా, శరీరంలోని అంతర్గత అవయవాలను కూడా నయం చేస్తుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఎలుకలు మరియు మానవ కణాలపై దాని విజయవంతమైన పరీక్షలు జరిగాయి. జులై 21 గురుపౌర్ణమి తరువాత తులా రాశివారు శుభవార్తలు వింటారు.. దశ తిరగబోతోంది..! వృద్ధాప్యం తగ్గించడం వల్ల వయస్సు పెరిగే కొద్ది వృద్దాప్య దశలో శరీర బరువు పెరిగి క్రింద పడే అవకాశం తగ్గుతాయని నిపుణులు తెలిపారు. ఈ పరిశోధన ముఖ్య ఉద్యేషం ప్రంపచలోని ప్రజలు ఆరోగ్యంగా జీవించడానికి ఐఎల్ 11 చికిత్స ప్రతి ఒక్కరికీ ఉపయోపడే విధంగా చేయాలన్నదే మా లక్ష్యం అని ఈ పరిశోధనలో తెలిపారు. నిరాకరణ : ఇక్కడ అందించిన సమాచారం సాధారణ అంచనాలు మరియు ఇంటర్నెట్ నుండి పొందిన సమాచారంపై ఆధారపడి ఉంటుంది. తెలుగు బోల్డ్‌స్కై దీనిని ధృవీకరించలేదు. ఇలాంటి పనులు చేసే ముందు నిపుణుల సలహా తీసుకోవాలి.

# ఈ డైట్ ఫాలో అయితే.. సంతానలేమి సమస్యకు చెక్.. ఫర్టిలిటీ సెంటర్లు అవసరమే లేదు..!

సంతానలేమి సమస్యలు ఇప్పుడు విపరీతంగా పెరిగిపో?య్. అధికారిక మెడికల్ లెక్కల ప్రకారం 40 శాతం మందికి పిల్లలు కలగడం లేదని రిపోర్టులు వస్తున్నాయ్. సమస్య వుందని తెలియగానే చాలా మంది పదుల సంఖ్యలో ఆసుపత్రులకు తిరిగి లక్షలు ఖర్చు చేస్తున్నారు. ఒక్కో జంట సంతానలేమి సమస్యకు సుమారు 5 నుంచి 6 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారంటే సమస్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. మార్కెట్లో కూడా మీకు సంతానం కలిగేటట్లు చేస్తామని అనేక ఫర్టిలిటీ సెంటర్లు ఇబ్బడి ముబ్బడిగా యాడ్లు ఇస్తున్నాయ్. మందులతో, ల్యాబరేటరీలతో కాకుండా సహజంగా సంతానలేమి సమస్యను తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. ఆహార అలవాట్లను, జీవన విధానాన్ని కొంత వరకు మార్చుకుంటే గనుక సంతానలేమి సమస్యను తగ్గించుకోవచ్చు. ఈ రోజు నుండి 35 రోజుల పాటు సవాళ్ళను ఎదుర్కోబోతున్న 6 రాశుల వారు, చాలా జాగ్రత్తగా ఉండాలి! పరిహారాలు అధిక బరువు పెరగడం కూడా సంతానలేమికి కారణంగా చెబుతున్నారు. బరువు ఎక్కువగా వుంటే ఈస్ట్రోజెన్ హార్మోన్ వున్నా పనిచేయకుండా అయిపోతుంది. ఇన్సులిన్ రెసిస్టెన్స్ వుండడం వల్ల, ఈస్ట్రోజెన్ రెసిస్టెన్స్ వుండడం వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. బరువు ఎక్కువగా వున్న వారికి వీర్య కణాలు వంకరగా అయిపోతాయ్. సరైన పరిమాణంలో వీర్యం వుండదు. జీవిన విధానాన్ని మార్చుకుంటే న్యాచురల్ పద్ధతిలో ఈ సంతానలేమి సమస్యకు చెక్ పెట్టువచ్చు. కెమెరాకు చిక్కిన అరుదైన తెగ.. అమెజాన్ అడవుల్లో ఇప్పటికీ



ఆదిమానవ సంస్కృతి..! ఈ ఐదు కారణాలతో ఇద్దరి జీవితాలు సర్వనాశనమే.. ఉదయం లేవగానే గ్యాప్ తీసుకుంటే లీటరునర నీళ్లు తాగి రెండు సార్లు మోషన్ వెళ్లే విధంగా చూసుకోవాలి. దంపతులిద్దరూ కాఫీ, టీలు తాగే అలవాటు వుంటే మానివేయాలి. కాఫీ టీలకు బదులుగా వెజిటేబుల్ జ్యూస్ లేదంటే పళ్ల రసాన్ని తీసుకోవాలి. ఈ జ్యూస్‌లు అటు మహిళలల్లో ఓవరీస్‌కు, ఇటు పురుషుల్లో టెస్టికల్స్‌ను మంచి పోషకాలను అందిస్తుంది. ఉదయం 7 నుంచి 9 మధ్యలో ఇలాంటి ఫ్రూట్ లేదంటే కూరగాయల జ్యూస్‌లను కచ్చితంగా తీసుకోవాలి. జ్యూస్‌లు తాగిన తరువాత మొలకెత్తిన గింజలను తీసుకోవాలి. మొలకెత్తిన విత్తనాల్లో పోషకాలు మెండుగా వుంటాయ్. మొలకెత్తిన పెసర్లు, మొలకెత్తిన చెనగలను తీసుకోవాలి. గుప్పెడు మొలకెత్తిన పెసర్లు తింటే పోషకాలు కావలసినంతగా అందుతాయ్. రోజూ ఇలాగే ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌ను తీసుకోవాలి. సంతానం కలిగే వరకు ఇడ్లీ, దోశ లాంటి టిఫిన్స్ ను తినడం ఆపివేయాలి. జులై 21 గురుపౌర్ణమి తరువాత తులా రాశివారు శుభవార్తలు వింటారు.. దశ తిరగబోతోంది..! ఇక మధ్యాహ్నం భోజనంలో రెండు పుల్కాలను ఆకుకూరతో, మరో కూరగాయల కూరతో తీసుకోవాలి. సోయా చిక్కుడు గింజలను ఉడకబెట్టి కూరలో వేసుకొని తినడం వల్ల మహిళల్లో ఈస్ట్రోజెన్ స్థాయి పెరుగుతుంది. మధ్యాహ్నం అన్నాన్ని తినకుండా పుల్కాలు, ఆకుకూరలను మాత్రమే తీసుకోవాలి. దీంతో పాటు ఒక కప్పు పెరుగును తీసుకోవచ్చు. కోర్కెలు నెరవేరుతాయి సాయంత్రం 5 నుంచి 5.30 మధ్యలో ఒక గ్లాసు పళ్ల రసాన్ని తీసుకోవాలి. ఇక రాత్రి 7 నుంచి 7.30 మధ్యలో డ్రై ఫ్రూట్స్‌ను గుప్పెడంత తీసుకోవాలి. మీకు వీలు కలిగితే వీటిని ఉదయాన్నే నీళ్లల్లో నానబెట్టుకొని సాయంత్రం 7 గంటల సమయంలో తినవచ్చు. ఇలా చేయడం వల్ల పురుషుల్లో వీర్యకణాలు కూడా బాగా పెరుగుతాయ్. ఇలా ఆహార నియమాలు పాటించడం వల్ల బరువు తగ్గడమే కాకుండా శరీరానికి కావాల్సిన పోషకాలు, సంతాన కలగడానికి కావాల్సిన పోషకాలు కూడా మెండుగా అందుతాయ్. బయట ఫర్టిలిటీ సెంటర్లకు లక్షలు ఖర్చు చేయకుండా ఇలా సహజమైన పద్ధతిని ఒక ఆరునెలలు పాటిస్తే 1 సంవత్సరం లోపే కచ్చితంగా మీకు సంతానం కలుగుతుంది. ఈ సహజమైన పద్ధతిలో కూడా ఫెయిల్ అయితే అప్పుడు ఔషదాల ద్వారా సంతానాన్ని కలిగించుకునే ప్రయత్నం చేయాలి. మంచి హార్మోనల్ డైట్ తీసుకోవడం వల్ల మీకు ఎలాంటి నష్టం కలగదు.




# వీరమల్లు 'అసుర హననం'.. బజ్ రగిలింది!



'హరిహర వీరమల్లు' సినిమా మెల్లమెల్లగా మళ్ళీ భారీ బజ్ క్రియేట్ చేస్తోంది. వరుసగా వాయిదాలు పడుతూ వస్తోన్న ఈ సినిమా ఎట్టకేలకు రిలీజ్ టార్గెట్ ను సెట్ చేసుకొని ప్రమోషన్స్ స్టార్ట్ చేసేసింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ఈ సినిమాలో బాబీ డియోల్, నిధి అగర్వాల్, నోరా ఫతేహి వంటి స్టార్ కాస్ట్‌తో రూపొందుతోంది. ఈ సినిమా జూన్ 12 విడుదల కానుంది. ఈ నేపథ్యంలో, సినిమా యొక్క ప్రమోషన్స్ అభిమానుల్లో భారీ అంచనాలను క్రియేట్ చేస్తున్నాయి. సినిమా నుంచి మూడవ సింగిల్ 'అసుర హననం' ఈరోజు విడుదలైంది. ఈ పాట లిరిక్స్, ఎంఎం కీరవాణి కంపోజింగ్ కు పర్ఫెక్ట్ సింక్ అయ్యింది. పాటలో పవన్ కళ్యాణ్ యొక్క పవర్‌ఫుల్ ప్రెజెన్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు అభిమానులను ఫిదా చేశాయి. 'అసుర హననం' పాట లిరిక్స్ గోసాల రాంబాబు అందించారు. అలాగే కాలభైరవ, సాయి, చరణ్ భాస్కరుని, లోకేశ్వర్, హైమత్ కలిసి ఆలపించారు. హరిహర వీరమల్లు సినిమా యొక్క కాన్సెప్ట్, స్టోరీ డీటైల్స్ అభిమానుల్లో భారీ అంచనాలను క్రియేట్ చేస్తున్నాయి. ఈ సినిమా వీరమల్లు అనే వారియర్ యొక్క జీవిత కథను చూపిస్తుంది. ఈ సినిమా లోపల ధర్మ యుద్ధం కోసం పోరాడుతూ, ఒక లెగసీని సృష్టిస్తూ వీరమల్లు యొక్క ప్రయాణాన్ని చూపిస్తుంది. 16వ శతాబ్దంలోని మొఘల్ సామ్రాజ్యాన్ని కూడా సినిమాలో బ్యాక్ డ్రాప్ స్టోరీగా ప్రజెంట్ చేయనున్నారు. మొదట క్రిష్ దర్శకత్వంలో మొదలైన ఈ సినిమా, చివరికి జ్యోతి కృష్ణ దర్శకత్వంలో ఫినిష్ అయ్యింది. ఈ మార్పు సినిమాకు ఎంతవరకు హెల్ప్ అవుతుందో చూడాలి ఇక ఈ సినిమా రెండు భాగాలుగా రూపొందుతున్న విషయం తెలిసిందే. మొదటి పార్ట్‌లోనే హై వోల్టేజ్ సన్నివేశాలు సెకండ్ పార్ట్‌పై అంచనాలు పెంచేలా ఉంటాయని మేకర్స్ చెబుతున్నారు. ఇక కీరవాణి సంగీతం సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిల్వనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఇప్పటికే మూడు సాంగ్స్ రిలీజ్ అయ్యాయి. ఇక మరో సాంగ్ ని కూడా త్వరలోనే రిలీజ్ చేయనున్నారు. సినిమాలో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలవనున్నట్లు చెబుతున్నారు. ఏదేమైనా హరిహర వీరమల్లు రిలీజ్ సమయానికి మంచి హైప్ క్రియేట్ చేసుకునేలా వెళుతోంది.

# హాలీవుడ్ ఎంట్రీతో యంగ్ టైగర్ ఎన్టీఆర్ సర్ ప్రైజ్!




బాలీవుడ్ తరహాలోనే యంగ్ టైగర్ ఎన్టీర్ హాలీవుడ్ ఎంట్రీ కూడా ప్లాన్ చేస్తున్నాడా? తారక్ నుంచి అభిమానులు మరో బిగ్ సర్ ప్రైజ్ ఆశించ వచ్చా? అంటే అవుననే ప్రచారం బాలీవుడ్ మీడియాలో మొదలైంది. తారక్ 'వార్ 2'తో బాలీవుడ్ లో లాంచ్ అవుతాడని అస్సలు ఊహించలేదు. ఆయన నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన కూడా రాలేదు. నేరుగా 'వార్ 2' సెట్స్ లో జాయిన్ అయిన తర్వాతే విషయం అర్దమైంది. అదీ హీరోగా కాకుండా తారక్ అక్కడ ప్రతి నాయకుడి పాత్రలో కనిపించడం అన్నది అభిమానులకు బిగ్ షాక్. దీంతో ఆ పాత్ర ఎలా ఉంటుందని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. దానికి తెర పడా లంటే ఆగస్టు వరకూ వెయిట్ చేయాల్సిందే. ఇక టైగర్ హాలీవుడ్ ఎంట్రీ విషయానికి వస్తే ఈ మధ్య తారక్ హాలీ వుడ్ నటులతో రెగ్యులర్ గా టచ్ లో ఉన్నట్లు వినిపిస్తుంది. 'బ్లాంక్ పాంథర్' నటుడు మైఖెల్ జోర్డాన్ తో తారక్ కి మంచి స్నేహం ఉంది.'నాటు నాటు నాటు' పాటకు ఆస్కార్ వచ్చిన సమయంలో స్నేహితుడు తారక్ గురించి ప్రత్యేకమైన పోస్ట్ పెట్టి తమ మధ్య బాండింగ్ ని రివీల్ చేసాడు. అప్పుడే ఇద్దరు ఎంత క్లోజ్ అన్నది అర్దమైంది. తాజాగా తారక్ మళ్లీ మైఖెల్ కి టచ్ లోకి వెళ్లడంతో పాటు కొంత మంది హాలీవుడ్ మేకర్స్ తోనే తారక్ మాట మంతి చేసినట్లు బాలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. తారక్ కు ఇష్టమైన గేమ్ ఏంటి? అన్నది ఇంతవరకూ ఎవరూ తెలియదు. ఈ విషయాన్ని కూడా మైఖెల్ బాస్కెట్ బాల్ అంటూ సమాధానం ఇచ్చాడు. ఈ ప్రచారం నేపథ్యంలో తారక్ హాలీవుడ్ కి వెళ్లాలంటూ అభిమానులు కూడా పోస్టులు షురూ చేస్తున్నారు. ఇంతటి ప్రతిభా వంతుడు భారత్ కే పరిమితం కాకూడదని ప్రపంచ దేశాల్ని తన నటనతో మెప్పించాలని ఆశిస్తున్నారు. ఈ ప్రచారం నిజమవ్వాలని ఆశిద్దాం.


# బాలీవుడ్ రాశీఖన్నా తాట తీస్తుందా?



అందాల రాశీఖన్నా టాలీవుడ్ లో సినిమాలు చేసినంత కాలం పెద్దగా కష్టపడింది లేదు. వచ్చిన పాత్రలు కూడా శక్తివంతమైనవి కాదు. హీరో సరసన రొమాంటిక్ సన్నివేశాలకు...పాటలకు తప్ప! రాశీఖన్నా నటిగా ఆరితేరింది లేదు. కాలక్రమంలో తెలుగులో అవకాశాలు కూడా తగ్గాయి. దీంతో రెండేళ్లగా కోలీవుడ్, బాలీవుడ్ లోనే సినిమాలు చేస్తోంది. గత ఏడాది రిలీజ్ అయిన 'ది సబర్మతి రిపోర్టు'లో రిపోర్టర్ పాత్ర పోషించింది. రాశీ కెరీర్ మొత్తంలో గొప్ప రోల్ ఇది.చాలెంజ్ తో కూడిన పాత్ర పోషించి విమర్శకుల ప్రశంసలందుకుంది. 'యోధ', 'సర్దార్' లాంటి చిత్రాల్లోనూ బలమైన పాత్రలు పోషించింది. ఈ పాత్రల కోసం అమ్మడు ప్రత్యకంగా సన్నధమైంది. చిత్రీకరణకు ముందు అవసరమైన వర్క్ షాపుల్లో పాల్గొంది. లుక్ పరంగా కొన్ని మార్పులు తీసుకొచ్చింది. ప్రస్తుతం రాశీ లుక్ లో చాలా మార్పులొచ్చాయి. టాలీవుడ్ లో ఉన్నంత కాలం బొద్దుగానే కనిపించింది. కానీ హిందీ పరిశ్రమ మాత్రం అమ్మడి తాట తీసిందనే చెప్పాలి. ఛాలెంజ్ విసిరే పాత్రలు రావడంతో అందుకు తగ్గట్టు నటించాల్సి వస్తోంది. దెబ్బలు తగిలినా లెక్క చేయకుండా పనిచేయడం అలవాటు చేసుకుందని నిన్నటి పోస్ట్ తో క్లారిటీ వస్తుంది. జిమ్ లో గడపాల్సిన సమయం పెంచింది. ఆన్ సెట్స్ లో రఫ్ గా నటించాల్సి వస్తే ధైర్యంగా ముందుకెళ్తుంది. బాలీవుడ్ ఇంత డేరింగ్ తో పనిచేయకపోతే పక్కన బెట్టేస్తారు. కొత్త అవకాశాలివ్వడానికి అక్కడ నిర్మాతలు ఆలోచిస్తారు. ఇవన్నీ గుర్తించే రాశీఖన్నా కూడా ఇన్నిరకాల మార్పులు తీసుకొచ్చింది. రాశీఖన్నా 'వార్' లాంటి భారీ యాక్షన్ చిత్రాలు చేయాలన్నది అమ్మడి డ్రీమ్. అలాంటి సినిమాలు చేయాలంటే? మరింత కఠినంగా పని చేయాల్సి ఉంటుంది. అందుకు అమ్మడు కూడా ప్రీపేర్డ్ గానే ఉన్నట్లు కనిపిస్తుంది.




# తన పోస్టుతో అందరినీ ఆకర్షించిన నాని



రీసెంట్ గా హిట్3తో రూ.100 కోట్ల మార్కు ను అందుకున్న నేచురల్ స్టార్ నాని ఇప్పుడు మరోసారి అందరి దృష్టిని తనవైపు మరల్చుకున్నాడు. అయితే ఈసారి నాని అందరినీ ఆకర్షించింది తన నటనతోనో, సినిమాతోనో కాదు. తాను సోషల్ మీడియాలో చేసిన పోస్టుతో. గతాన్ని గుర్తు చేసుకుంటూ నాని ఓ స్వీట్ ఫోటోను ఇప్పుడు తన ఇన్‌స్టాలో షేర్ చేసుకున్నాడు. తన అక్క గంటా దీప్తి బర్త్ డే సందర్భంగా నాని తమ చిన్ననాటి ఫోటోను షేర్ చేయగా, ఆ ఫోటో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. దీప్తి కేవలం నానికి అక్కగా మాత్రమే కాకుండా తన సక్సెస్ లో కూడా ఎంతో కీలక పాత్ర పోషించింది. నిర్మాతగా నాని ఎన్నో ప్రశంసలు పొందిన కోర్టు సినిమాకు దీప్తి సహ నిర్మాతగా వ్యవహరించడంతో పాటూ ఆ సినిమాకు దీప్తి ఎంతగానో కష్టపడిందని నానినే వెల్లడించిన విషయం తెలిసిందే. హిట్ ఫ్రాంచైజ్ సక్సెస్ అవడంలో కూడా దీప్తి పాత్ర చాలానే ఉందని నాని చెప్పాడు. నాని సోదరి దీప్తి కో ప్రొడ్యూసర్ గానే కాకుండా గతంలో మీట్ క్యూట్, అనగనగా ఒక నాన్న అనే షార్ట్ ఫిల్మ్ కు దర్శకత్వం కూడా వహించి తన టాలెంట్ ను బయటపెట్టింది. దీప్తి బర్త్ డే సందర్భంగా నాని అక్కకి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఈ సెలబ్రేషన్స్ ను నీతో కలిసి చేసుకోవడానికి వెయిట్ చేయలేకపోతున్నా అని దీప్తితో కలిసి ఉన్న చిన్ననాటి ఫోటోను షేర్ చేశాడు.తన సొంత బ్యానర్ ద్వారా కొత్త టాలెంట్ ను ఎంకరేజ్ చేస్తూ ఎంతో పేరు తెచ్చుకున్న నాని ఆ బ్యానర్ లో తన అక్క దీప్తి ను కూడా భాగం చేసి తన సక్సెస్ లో కీలకంగా మార్చుకున్నాడు. తన కెరీర్ లోని మెయిన్ పిల్లర్స్ లో తన అక్క దీప్తి కూడా ఒకరని నాని ఎప్పుడూ చెప్తూ ఉంటాడు. ఈ పోస్ట్ కు నాని ఫ్యాన్స్ దీప్తికి విషెస్ తెలుపుతూ, నాని హీరోగా, నిర్మాతగానే కాదు, ఫ్యామిలీ మెంబర్ గా కూడా మంచి విలువలు పాటిస్తున్నాడని కామెంట్ చేస్తున్నారు.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**